పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం। అనకాపల్లి। అల్లూరి జిల్లా


## జర్రెలాపోదోర్‌లో రోడ్డు సౌకర్యం కల్పించాలి

**రోడ్డు మార్గంలేక అనేక మంది ప్రజలు మరణించారు**

**పురిటి నొప్పులు వచ్చిన, అనారోగ్యం వచ్చిన డోలి మోతలే దిక్కు**

**జర్రేలాపోదోర్ గ్రామస్తులు వంతాల కళ్యాణ్, గోపాల్**





**ముంచంగిపుట్టు,పెన్ పవర్,ఆగస్టు 02**

రోడ్డు మార్గం లేకపోవటంతో పురిటి నొప్పులు వచ్చిన, అనారోగ్యం వచ్చిన ఆ ప్రాంత ప్రజలకు డోలీ మోతలే దిక్కు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో చికిత్స అందక అనేక మంది చనిపోయిన దాఖలాలు ఉన్నాయి. కొండలు లోయలు దాటి ఆ గ్రామానికి ప్రయాణం, బైక్ అంబులెన్స్ కూడ గ్రామంలో రాని పరిస్థితి. ఇటువంటి దయనీయ పరిస్థితుల్లో గ్రామానికి రోడ్డు సౌకర్యం కలిపించండి మహాప్రభో అని వేడుకుంటున్న ఆగ్రామ, ప్రాంత ప్రజలు. వివరాల్లోకి వెళితే...అల్లూరి జిల్లా,ముంచంగిపుట్టు మండలం, మారుమూల రంగబయలు పంచాయతీ, జర్రెలాపోదొర్ గ్రామానికి రోడ్డు సౌకర్యంలేక ఆ గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు వంతాల కళ్యాణ్, వంతాల గోపాల్ తెలిపారు. పాత్రికేయులతో సోమవారం వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు గడిచిన ఆ గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులతో జీవనం కొనసాగిస్తున్నమని, జర్రెలాపొదోర్ గ్రామంలో సుమారు 30 కుటుంబాలకు గాను 120మంది జనాభా కలిగి నివసిస్తున్నామన్నారు. అయితే గ్రామానికి రోడ్డు సదుపాయం లేకపోవడంతో గ్రామస్తులు ఎవరైనా అనారోగ్యం బారిన పడిన కనీసం బైక్ అంబులెన్స్ వచ్చే పరిస్థితి కూడ లేదని, గర్భిణులు ఎవరైనా పురిటి నొప్పులతో బాధపడిన డోలిలో తరలించే పరిస్థితి ఏర్పడిందన్నారు. రంగబయలు పంచాయితీ చంపపుట్టు ప్రధాన రహదారి నుండి జర్రేలాపోదొర్, కొట్లగూడ, నువ్వగూడా, బుడ్డపనస, గొబ్బోర్ పడ వరకు సుమారు 15 కిలోమీటర్లు రోడ్డు సౌకర్యం లేక ఐదు గ్రామాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. నిత్యవసర సరుకులకు మండల కేంద్రానికి రావాలన్న, అత్యవసర పరిస్థితుల సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని జర్రెలాపోధోర్ గ్రామస్తులు వాపోతున్నారు. కావున అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మారుమూల రంగ బయలు పంచాయితీ చంప పుట్టు నుండి గోబోర్ పడ వరకు రోడ్డు మం జూరు చేసి ఐదు గ్రామాల ప్రజల కష్టాలు తీర్చాలని ప్రభుత్వాన్ని వేడు కుంటున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు వంతాల నాగేశ్వరరావు, వంతాల కొమ్ములు, వంతాల తెల్సు తదితరుల ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## అధికారుల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్**



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబరు 2**

జిల్లాలో వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో చింతూరు డివిజన్ పరిధిలోని అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ నుండి అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతూరు డివిజన్ పరిధిలోని వి. ఆర్. పురం, మండలంలోని శ్రీరామగిరి పంచాయతీ పరిధిలో శ్రీరామగిరి, చొక్కంపల్లి, కొత్తూరు, అల్లూరు, రామవరం పంచాయతీ రామవరం, ఎవిగూడెం, చిన మోకపల్లి పంచాయతీలో చింతరేవుపల్లి, గుండుగూడెం తదితర గ్రామాలలో వరద ప్రభావానికి గురయ్యే అవకాశం ఉన్నందున ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. గోదావరి, శబరి నదులకు 9 లక్షల క్యూసెక్కుల నీరు చేరే అవకాశం ఉన్నందున తగిన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. గోదావరి 35 అడుగులు దాటితే పలు రహదారులు ముంపుకు గురయ్యే అవకాశం ఉందన్నారు. గ్రామ స్థాయి అధికారులు స్థానికంగా అందుబాటులో ఉండి ప్రజలకు అవసరమైన నిత్యావసర సరుకులు సిద్ధం చేసుకుని పంపిణీ చేయాలన్నారు. బియ్యం, పప్పులు, పామాయిల్ ఎం. ఎల్. ఎస్ పాయింట్లకు చేర్చాలన్నారు. ఎంపిడిఓ, తాహశీల్దారులు అప్రమత్తమంగా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. వృద్ధులు, గర్భవతులు, బాలింతలను ముందుగానే సురక్షతి ప్రాంతాలకు తరలించాలని చెప్పారు. చింతూరులో కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయాలన్నారు. అవసరమైన మందుల నిల్వలను అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. ప్రతీ గంటకు వాటర్ స్థాయిలను పరిశీలించాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ నీటి సరఫరా విభాగం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేసారు. విద్యుత్తు సమస్యలుంటే వెంటనే పరిష్కారం చేయాలని చెప్పారు. వరద సహాయక చర్యలు, ఇతర సంఘటనల సమాచారం సకాలంలో అందించాలని అన్నారు. ప్రజల నుండి ఎక్కడా ఎటువంటి ఫిర్యాదులు రాకుండా సేవలందించాలన్నారు. ఈ సమావేశంలో ఎస్పీ అమిత్ బర్దార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ్, చింతూరు ఐటిడి ఏ పి ఓ అపూర్వ భరత్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, జిల్లా అధికారులు, తాహశీల్దారులు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు వారి గ్రామాన్ని దత్తత తీసుకోవాలి

**మాతా, శిశు మరణాలు లేకుండా చూడాలి**

**పిల్లల ఎదుగుదలపై దృష్టి సారించాలి -జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్**







**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,సెప్టెంబర్ 02**

అంగన్వాడీలు వారు పనిచేస్తున్న గ్రామాన్ని దత్తత తీసుకొని అక్కడ మాతా శిశు మరణాలు జరగకు0డా జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ స్పష్టం చేసారు.సోమవారం రాష్ట్రీయ పోషణ్ మాహ్ (జాతీయ పౌష్టికాహార మాసోత్సవం) సందర్భంగా స్థానిక కాఫీ హౌస్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,ఈ నెల ఒకటవ తేదీ నుండి 30 వ తేదీ వరకు జరుగు ఈ మాసోత్సవాలలో పిల్లలకి, యుక్త వయసు ఆడ పిల్లలకి, గర్భిణీలకు రక్త హీనత శిభిరాలు నిర్వహించి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పిల్లల ఎదుగాలపై దృష్టి సారించి వారి ఎదుగుదలను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఆరు నెలలు నిండిన శిశువులకు అదనపు ఆహారాన్ని అందజేయాలని సూచించారు. సాంకేతికను వినియోగించి పౌష్టికాహారం అందేవిధంగా ట్రాక్ చేయాలని, క్షేత్ర పరిశీలనలో పిల్లల ఎదుగుదల నమోదు చేయాలని, లబ్దిదారు వివరాలు మొబైల్ యాప్ లో అప్ డేట్ చేయాలని ఆదేశించారు. వ్యక్తిగత, సామాజిక పరిశుభ్రతలపై అవగాహన కల్పించి వారిని మెరుగైన ఆరోగ్యం పొందేందుకు ప్రోత్సహించాలన్నారు.అన్ని శాఖల సహకారంతో విస్తృత ప్రచారం గావించి పౌష్టికాహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. గర్భం ధరించిన మూడవ నెలలో తప్పనిసరిగా నమోదు చేయకపోవడం,డాక్టర్లు, ఎఎన్ఎ0లు, ఆశా వర్కర్లు ఇచ్చిన సలహాలు, సూచనలు పాటించకపోవడం, బాల్య వివాహాలు, రక్త హీనత, కొత్త జంటలకు అవగాహన లేకపోవడం తదితర కారణాల వల్ల మాతా శిశు మరణాలు జరిగే అవకాశం ఉందని కలెక్టర్ విశ్లేసించారు. వాటి నివారణకు ప్రతి అంగన్వాడీ కార్యకర్త గ్రామాన్ని దత్తత తీడుకుని తన ఊరిలో మాతా శిశు మరణాలు జరగకూడదన్న సంకల్పంతో కృషి చేయాలని కలెక్టర్ హితభోద చేసారు. అంగన్వాడీలు ప్రతి వారం గర్భిణని సందర్శించాలని, ప్రతి నెలా విలేజ్ హెల్త్ అండ్ న్యూట్రిషన్ డే నిర్వహించాలని సూచించారు.గ్రామాలలో చైల్డ్ మేరేజ్ ప్రొటెక్షన్ అండ్ మోనిటరింగ్ కమిటీ ఆధ్వర్యంలో అవగాహన పెంచి బాల్య వివాహాలు నివారించాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగితే సంబంధిత అంగన్వాడి పై కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.గర్భం దాల్చిన నాటి నుండి ప్రసవం జరిగి బిడ్డ ఎదుగుదల వరకూ అంగన్వాడీ కార్యకర్త, ఎఎన్ఎ0లు భాద్యత వహించాలని కలెక్టర్ ఆదేశించారు.కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు సామూహిక సీమంతాలు, చిన్నారులకు సామూహిక అన్న ప్రాసనలను కలెక్టర్ చేతుల మీదుగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎన్. సూర్యలక్ష్మి, డిఎంహెచ్ఓ డా. జమాల్ భాషా, డిఇఓ పి. బ్రహ్మాజీ, డిఎస్ఓ టి. వెంకటేశ్వర్లు, డిటి ప్రశాంత్, పాడేరు డివిజన్ సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.


## పేదల ఇళ్ళను కమర్షియల్ కాంప్లెక్స్ చేయొద్దు


**సూర్య తేజ నగర్ నాయకులను హెచ్చరించిన ఎమ్మెల్యే వెలగపూడి**

**ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా**

**12 వ వార్డులో వనం మనం -మొక్కలు నాటిన ఎమ్మెల్యే వెలగపూడి**







**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 2**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు జన్మదినం సందర్భంగా వనం మనం కార్యక్రమం పురస్కరించుకుని తూర్పు నియోజకవర్గం 12 వ వార్డ్ చిన్నగదిలి నార్త్ షిరిడి సాయిబాబా గుడి నుండి ఆరిలోవ అంబేద్కర్ నగర్ లింక్ రోడ్డు అనుకుని ఉన్న డివైడర్ పై మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆలోచన విధానంతో వనం మనం మొక్కలు నాటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దానిలో భాగంగానే రాష్ట్రం నలుమూలల నగర పరిధిలో నియోజకవర్గాల వారీగా వనం మనం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం కొనసాగుతుందని దానిలో భాగంగానే 12వ వార్డులో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టడం జరిగిందని ఎమ్మెల్యే వెలగపూడి అన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్కనాటాలని తూర్పు నియోజకవర్గం లో రోడ్ ప్రక్కన కాలి ప్రదేశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా టిడిపి ప్రభుత్వం సూర్య తేజ నగర్ ప్రజలకు రే పథకం ద్వారా ఇల్లు నిర్మాణం చేపట్టి వారికి అందజేయడం జరిగిందని పేదల కోసం నిర్మించిన ఇళ్లను కమర్షియల్ కాంప్లెక్స్ గా మార్చవద్దని అటువంటి చర్యలకు ప్రభుత్వం వ్యతిరేకమని గ్రామ పెద్దలను ఉద్దేశించి ఆయన చింత ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే ప్రాంతంలో 60 అడుగుల రోడ్డు పనులకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ అధికారులను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో, జోనల్ కమీషనర్, శైలజ వల్లి,టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఒమ్మి సన్యాసిరావు,జీవీఎంసీ ఏ ఈ వెంకటేశ్వరరావు.వార్డు ఇంచార్జె ఒమ్మి అప్పలరాజు, వార్డు అధ్యక్షులు, గాడి సత్యం,పార్లమెంట్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్.పార్లమెంట్ సెక్రటరీ ఏడువాక సన్యారావు,వార్డు సెక్రటరీ,పోతినా భరత్, రామకృష్ణ.జీవీఎంసీ సిబ్బంది,స్థానిక టీడీపీ, జనసేన, బీజేపీ కార్యకర్తలు, డ్వాక్రా మహిళలు, అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## జరగనిపనులకు బిల్లులు ఎలా చెల్లిస్తాం?

**తప్పుడు ఆరోపణలు మానుకోవాలి-జెయి రామకృష్ణ**



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 2:**

చేయని, జరగని పనులకు బిల్లు ఎలా చెల్లిస్తామని? కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు తనపై తప్పుడు ఆరోపణలు మానుకోవాలని మండలం ఇంజనీరింగ్ అధికారి, ఎస్ఎంఐ జేఈ రామకృష్ణ అన్నారు. బూదరాళ్ల దూర పొలంలో చెక్ డాం పనికి సంబంధించి వర్క్ ఆర్డర్ లేదన్నారు. ఒకవేళ ఆ పనికి సంబంధించి అగ్రిమెంట్ ఏమైనా ఉంటే తమ కార్యాలయానికి పట్టుకు రావాలని జెయి రామకృష్ణ కోరారు. దొడ్డవరం అంగన్వాడి భవనానికి సంబంధించి రూ.10 లక్షలకు గాను, రూ. 9 తొమ్మిది లక్షలు బిల్లు కాంట్రాక్టర్ రాజబాబు తీసేసుకున్నారని, మిగతా రూ.1 లక్ష మాత్రమే పెండింగ్ ఉందని, ఆ పని కూడా తన హయాంలో జరిగింది కాదన్నారు. యు. చీడిపాలెంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రానికి సంబంధించి బిల్లు చెల్లించడమే కాకుండా, అదనంగా అడ్వాన్స్ కూడా ఇవ్వడం జరిగిందన్నారు. అయితే నేటికీ రైతు భరోసా కేంద్రం పని పూర్తి చేసి తమకు భవనం అప్పగించ లేదని ఆయన అన్నారు. అలాగే కమ్యూనిటీ హాల్ పని ఎక్కడ చేశారు, ఎప్పుడు చేశారు, వివరాలు ఉంటే తమ కార్యాలయానికి పట్టుకు రావాలని ఆయన కోరారు. కల్వర్ధులు గాని, డ్రైనేజీలు గాని, సీసీ రోడ్లు గాని ఎక్కడ ఏ పనులు చేయలేదని, ఒకవేళ చేసిన పనులు ఉంటే తమ కార్యాలయానికి పట్టుకు రావాలని జెయి రామకృష్ణ కోరారు. అంతేతప్ప లేనిపోని ఆరోపణలు చేస్తే తాను లీగల్ గా ముందుకెళ్తానని, ఉన్నతాధికారులకు కూడా ఫిర్యాదు చేస్తానని ఆయన హెచ్చరించారు.

# పరవాడలో ఘనంగా జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### స్వదేశీ జాతి మొక్కలు నాటిన ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు







పరవాడ (పెన్ పవర్ )సెప్టెంబర్ 2

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు సోమవారం ఉదయం పరవాడ జనసేన పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన స్వదేశీ జాతి మొక్కల నాటే కార్యక్రమానికి విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు, పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని గ్రీన్ ఆంధ్ర... క్లీన్ ఆంధ్ర...కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పరవాడ గ్రామంలో సర్పంచ్ క్యాంప్ కార్యాలయంలో జరిగిన పవన్ కళ్యాణ్ , గ్రామ సర్పంచ్ సిరిపురపు అప్పలనాయుడు పుట్టినరోజు కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధ రావు, మాజీ ఎంపీపీ మాస వరపు అప్పలనాయుడు, పంచకర్ల మణికంత, వియ్యపు చిన్న, సర్పంచులు కన్నూరు దేవి వెంకటరమణ, మోటూరు సన్యాసినాయుడు, కల్పన రాజశేఖర్, పైల రామచంద్రరావు, స్థానిక జనసేన, బిజెపి టిడిపి నాయకులు రెడ్డి శ్రీనివాసరావు, సిరిపురపు అయ్యబాబు, పెద్దిశెట్టి సత్య రావు, బొద్దపు అయ్యబాబు, కూన్డపు సోమునాయుడు, గండి నమో, రాజానసత్యం, గండి ఈశ్వరరావు, సిరిపురపు రాజేష్, చీపురుపల్లి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల





పరవాడ (పెన్ పవర్) సెప్టెంబర్ 2

జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా ఈ బోనంగి సర్దార్ గౌతు లచ్చన్న జంక్షన్లో జనసేన పార్టీ రూరల్ జిల్లా కార్యదర్శి బుగిడి రామ గోవిందరావు ఆధ్వర్యంలో ఇండస్ హాస్పిటల్ సౌజన్యంతో సోమవారం ఏర్పాటు చేసిన ఉచిత మెగా రక్తదాన శిబిరాన్ని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఈ బోనంగి సర్పంచ్ శ్రీనివాస్ కాసులు, మాజీ ఎంపీపీలు పైల జగన్నాథరావు,మాసవరపు అప్పలనాయుడు , దుల్ల రామునాయుడు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు చిన్న,కన్నూరు వెంకటరమణ, రావాడ సర్పంచ్ మోటూరు సన్యాసినాయుడు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జన సైనికుల ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమం





గాజువాక :పెన్ పవర్, సెప్టెంబర్ 02

ఉప ముఖ్యమంత్రి కొణిదల.పవన్ కళ్యాణ్ జన్మదినం సందర్భంగా క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అనే నినాదంతో వనమహోత్సవ కార్యక్రమాన్ని జీవీఎంసీ 65 వ వార్డు జనసేన పార్టీ యువ నాయకుడు సనపల డిల్లేశ్వరరావు ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డు పరిధి కాకతీయ కూడలిలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ వార్డ్ ఇన్చార్జి రెయ్యి రత్నం, న్యూ పోర్టు లా అండ్ ఆర్డర్ సీఐ దాలిబాబు పాల్గొని మొక్కలు నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినీ అభిమాన హీరో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా వన మహోత్సవం పేరునా మొక్కలు నాటడం చాలా సంతోషము అని అన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలు కానీ సమాజ అభివృద్ధిలో కానీ కృషి చేయడంలో జనసైనికులు ఎప్పుడూ ముందుంటారు అన్నారు. ఈ కార్యక్రమంలో 65వ వార్డ్ జనసైనికులు విష్ణు, అనిల్ కుమార్, శేఖర్, రాయప్ప, బద్రి, సంతోష్, కిరణ్ , ప్రసాద్, మహేష్, అనిల్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా వైసిపి నాయకులు పైల హరీష్, టీవీ అప్పారావు జన్మదిన వేడుకలు





పరవాడ (పెన్ పవర్ సెప్టెంబర్ 2

స్థానిక వైఎస్ఆర్ సీపీ కార్యాలయంలో సీనియర్ వైసిపి నాయకులు పైల హరీష్ , పైల అప్పారావు (టీవీ) పుట్టిన రోజు వేడుకలు యూత్ సభ్యులు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంపీపీ పైల వెంకట పద్మలక్ష్మి శ్రీనివాసరావు , జడ్పిటిసి సభ్యులు పైల సన్యాసిరాజు ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కొన రామారావు,ఉప సర్పంచ్ బండారు రామారావు , జేసిఎస్ కన్వీనర్ వెన్నెల సన్యాసిరావు , బొద్దపు చిన్నారావు , బొంది అచ్చిబాబు బురద రాజు పల్ల గోవింద్ వార్డ్ మెంబర్ పైల వెంకటరావు ,నాయకులు కావాలి వాసు , రొంగలి గంగరాజు వర్రీ హరి యూత్ సభ్యులు పైల పైడం నాయుడు , చీపురుపల్లి శ్రీనివాసరావు , వర్రీ భస్కరరావు ,బొంకుల దిబ్బ యూత్ ,నూకాంబికా యూత్ , పైల యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలి -జిల్లా కలెక్టర్ విజయ క్రిష్నన్






అనకాపల్లి(పెన్ పవర్), సెప్టెంబర్ 02

జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తంగా ఉంటూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం లో డిఆర్ఓ, ఆర్డీఓలు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, అన్ని శాఖల మండల, క్షేత్రస్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ మాట్లాడుతూ వర్షాల కురుస్తున్న వేళ మున్సిపాలిటీలలో వర్కర్లు పనిచేయాలని, పంచాయతీలలో గ్రామాలలో డ్రైన్లు శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై చెత్త నిలవ లేకుండా చూడాలన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా కాలువల్లో నీరు ముందుకు వెళ్లేలా చూడాలన్నారు. మంచినీటి సరఫరా చేయడంతో పాటు పైప్ లైన్లకు ఎక్కడా లీకేజీ లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో వర్షాల కారణంగా విద్యుత్, తాగునీటి, రోడ్డు సౌకర్యం, ఇళ్లు, చెట్లు కూలిపోవడం, ఇతర ఏవైనా అవాంతరాలు ఏర్పడితే వెంటనే సంబంధిత శాఖలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా డివిజన్ల నుంచి రిపోర్టులను ఫార్మాట్ రూపంలో జిల్లా అధికారులు అందించాలన్నారు. ఎక్కడ నీరు నిలబడకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. మండల, పంచాయతీల వారీగా శానిటేషన్ వర్కర్లు, శానిటేషన్ యాక్టివిటీలు వెంటనే మొదలు పెట్టాలని డీపీఓ, ఎంపీడీవోలకు సూచించారు. వాటర్ ప్యూరిఫికేషన్, వాటర్ సేఫ్టీ చేపట్టాలని, తాగునీరు అందుబాటులో ఉండేలా చూసుకోవాలన్నారు. రోడ్ల పక్కన తోపుడుబండ్లలో విక్రయించే ఆహార పదార్థాలు వల్ల ప్రజలకు ఎటువంటి ఆరోగ్య ఇబ్బందులు తలెత్తకుండా మండల కమిటీలు ఏర్పాటు చేసి పర్యవేక్షించాలన్నారు. రెసిడెన్షియల్ స్కూల్స్ నందు కూడా విద్యార్థులకు అందించే ఆహార పదార్థాల సప్లై విషయంలో ఎటువంటి రాజీ పడకూడదని , అదేవిధంగా విద్యార్థులకు వేడి చేసిన మంచినీటిని పంపిణీ చేసేలా సంబంధించిన అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఆర్డీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిస్థితిని పర్యవేక్షించాలన్నారు. జిల్లా అధికారులు క్షేత్రస్థాయిలో తనిఖీలు నిర్వహించాలని, జిల్లా అంతా పర్యటించాలన్నారు. ఆర్ అండ్ బి, వ్యవసాయం, పంచాయతీ, పశు సంవర్ధక శాఖ, హార్టికల్చర్, మత్స్యశాఖ ఇతర శాఖల పరిధిలో అధికారులు సన్నద్ధంగా ఉండి అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఆసుపత్రులకు మెడికల్ సిబ్బంది అందరూ హాజరయ్యేలా చూడాలని డిఎంహెచ్ఓ, డిసిహెచ్ఎస్, ప్రభుత్వాసుపత్రి సూపరింటెండెంట్ లను ఆదేశించారు. మెడికల్ అధికారులు, ఏఎన్ఎంలు ప్రతి ఇంటికి వెళ్లాలని, 24 గంటల్లో ఫీవర్ సర్వే చేసి, ఎవరైనా జ్వరాలకు గురైనట్లయితే చర్యలు తీసుకోవాలన్నారు. విష జ్వరాలు జిల్లాలో ప్రబలకుండా ప్రస్తుత పరిస్థితుల్లో వైద్య ఆరోగ్యం పరంగా ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, రెవిన్యూ డివిజనల్ అధికారులు చిన్ని కృష్ణ, జయరాం, మండల తహసిల్దార్లు, ఎంపీడీవోలు, జిల్లాస్థాయి మరియు మండల స్థాయి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి షూటింగ్ పోటీలో ప్రతిభ కనబరిచిన గాజువాక విద్యార్థులు



గాజువాక :పెన్ పవర్, సెప్టెంబర్ 02

పారిశ్రామిక ప్రాంతం గాజువాక నియోజక వర్గం, పెద గంట్యాడ నడుపూరు ప్రాంతానికి చెందిన బి టెక్ చదువుతున్న లోహిత్, ఎం.బి.ఏ చదువుతున్న వైష్ణవి లు రైఫిల్ షూటింగ్ లో రాణిస్తున్నారు. ఇటీవల హైదరాబాద్ లో జరిగిన రాష్ట్రస్థాయి 24వ షూటింగ్ చాంపియన్ షిప్ రైఫిల్ షూటింగ్ -2024 పోటీలలో అక్క, తమ్ముడు లోహిత్, వైష్ణవి లు రైపిల్ షూటింగ్ పోటీలలో పాల్గొన్నారు. మహిళల విభాగంలో 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ పోటీలలో సిల్వర్ మెడల్ సాధించగా, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ యూత్ మెన్ విభాగంలో సిల్వర్ మెడల్, 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ జూనియర్ మెన్ విభాగంలో బ్రాంజ్ మెడల్, 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ జూనియర్ విభాగంలో బ్రోం జ్ మెడల్, 25 మీటర్ల సెంటర్ ఫైర్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించారు. సౌత్ జోన్ లో కూడా పలు మెడల్స్ సాధించారు. ఆగస్ట్ 31 న హైదరాబాద్ లో వీరికి మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా కాలేజీ సిబ్బంది, స్థానికులు, కుటుంబ సభ్యులు అభినందనలు తెలిపారు.



## తాణాం గ్రామంలో ఘనంగా ఉపముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





పరవాడ (పెన్ పవర్ )సెప్టెంబర్ 2

తాణాం గ్రామ పంచాయితీ సర్పంచ్ కన్నూరు దేవివెంకటరమణ ఆద్వర్యంలో ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా మంత్రి రాజు చెరువు దగ్గర క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర అనే కార్యక్రమంలో కొబ్బరి చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు పైల జగన్నాథరావు,వైస్ ప్రెసిడెంట్ వర్రి మంగలక్ష్మి వసంత రావు , వార్డు మెంబర్లు పైల లలిత దేముడు బాబు , చీపురుపల్లి కృష్ణ వేణి , గొరుపుటి సన్యాసి నాయుడు, గొరుపుటి సన్యాసి రావు, రొంగల లక్షిదేవి అప్పారావు , రొంగల రమ్య సన్యాసిరావు , పైల జానకిరావు , చీపురుపల్లి లక్ష్మి శ్రీను , పైల కూమారి అప్పారావు , గొరుపుటి సతీష్ , వర్రి వెంకటరమణ , మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానిక అధికారులు కన్నం నాయుడు ,కన్నూరు , పైల యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం జన్ మన్ పథకంలో గృహాలకు సర్వే వేగవంతం చేయాలి

### పెదవలస సర్పంచ్ పాంగి కృష్ణవంశీ



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 03

పీఎం జన్ మన్ పథకానికి సంబంధించి పివిటిజి గ్రామాలలో నూతన గృహాల నిర్మాణం కొరకు అర్హులైన లబ్ధిదారులను గుర్తించటానికి సర్వే వేగవంతం చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం, పెద వలస పంచాయతీకి చెందిన సర్పంచ్ పాంగి కృష్ణవంశీ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అన్ని రంగాలలో వెనుకబడిన పివిటిజి లకు విద్య,వైద్యం, రోడ్డు మంచినీరు ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని కోరారు. పలు పివిటిజి గ్రామాలలో నేటికి నేటికీ సరైన రోడ్లు,మంచినీటి సదుపాయం, పాఠశాలలు లేవని వీటన్నిటిని గుర్తించి మౌలిక సదుపాయాల కల్పనకు, గృహ నిర్మాణాలకు, ప్రభుత్వం చొరవ చూపాలని కృష్ణవంశీ కోరారు.

## మొక్కలు నాటిన జనసేన నాయకుడు వర్రి పరదేశి నాయుడు



పరవాడ (పెన్ పవర్) సెప్టెంబర్ 2

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా పెందుర్తి శాసన సభ్యులు పంచకర్ల రమేష్ బాబు పిలుపు మేరకు తాణం జనసేన నాయకులు వర్రి పరదేశి నాయుడు గ్రీన్ ఆంధ్రాలో భాగంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సోమవారం మొక్కలు నాటారు. విద్యార్థులకు మిఠాయిలు పంచారు. గ్రామంలో చెత్తను ఎత్తి పారిశుధ్య నిర్మూలన పనులు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యులు పైల జగన్నాధరావు, గ్రామ సర్పంచ్ శ్రీమతి కన్నూరు దేవి వెంకటరమణ , ప్రధానోపాధ్యాయులు, వార్డ్ మెంబర్లు, జన సేన కార్య కర్తలు, తెలుగు యువత, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గొల్లపల్లిలో జ్వర బారిన పడి గిరిజనుడు మృతి!



గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 2

అల్లూరి సీతారామరాజు జిల్లా అమ్మవారి దారకొండ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన గిరిజనుడు కాకూరి శీను బాబు (27) విష జ్వరం బారిన పడి ఆదివారం రాత్రి మృతి చెందాడు.గత వారం రోజులుగా తీవ్ర జ్వరంతో బాధపడుతున్న శీను బాబుకి సకాలంలో వైద్యం అందక మృతి చెందాడని కుటుంబీకులు తెలిపారు. ఆదివారం జ్వరంతో పాటు కడుపునొప్పి రావడంతో తీవ్ర ఇబ్బందులు అస్వస్థతకు గురైన శ్రీను బాబు మృతి చెందాడని ఆయన కుటుంబీకులు తెలియజేశారు.

## హుకుంపేటలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఘన నివాళి



స్టాఫ్ రిపోర్టర్,పాడేరు, హుకుంపేట, గూడెం కొత్తవీధి, పెన్ పవర్,సెప్టెంబర్ 2

అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండల కేంద్రంలో దివంగత నేత, స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని హుకుంపేట సర్పంచ్ సమీడ వెంకట పూర్ణిమ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజలకు అందించిన పరిపాలన, సంక్షేమ పథకాలు వంటి వాటిని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ వైసిపి మండల అధ్యక్షుడు కొండబాబు, మాజీ వైస్ ఎంపీపీ రవిప్రసాద్, సీనియర్ నాయకులు గుండేరు సత్యం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొండలరావు, వాణిజ్య విభాగం అధ్యక్షులు శ్యాముల్, మాజీ జెడ్పిటిసి కాసులమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు సింహాచలం, ఎంపీటీసీ సుశీల, భీమ లింగేష్, సర్పంచు రూప, నాయకులు మురళి,అనిల్, లక్ష్మయ్య,చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### సర్పంచ్ వనపల కాసులమ్మ



గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో రైతు సేవ కేంద్రం వద్ద రైతులకు 90 శాతం సబ్సిడీ ద్వారా పంపిణీ చేసే రాజ్మా విత్తనాలను ఎన్డిఏ కూటమి నాయకులతో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్మా విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని దళారులకు విక్రయించవద్దు అని తెలిపారు.అలాగే ఈ పంట నమోదు చేయించుకోవాలని దీనివలన పంట నష్టం సంభవిస్తే నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుందని కావున ఈ పంట నమోదు చేయించుకోవాలని వివరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చల్లంగి శ్రీధర్, వార్డు సభ్యులు రఘురాం, ఎన్డీఏ కూటమి నాయకులు కొండబాబు, ముర్ల కోటేశ్వరరావు, భూపతి. వైసిపి నాయకులు వనపల రాజేష్, సత్తిబాబు,నడిపి పడాల్, గంగరాజు, అగ్రికల్చర్ అసిస్టెంట్ సింహాచలం, సచివాలయం సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## నర్సీపట్నంలో ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు

నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 02)

జనసేన పార్టీ వ్యవస్థాపకులు, పవర్ స్టార్, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు నర్సీపట్నంలో ఘనంగా జరిగాయి. పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకుని నియోజకవర్గ ఇంచార్జ్ రాజాన సూర్యచంద్ర ఆధ్వర్యంలో సేవా వారోత్సవాలు, జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక నర్సీపట్నం ఏరియా ఆసుపత్రిలో రోగులకు పాలు, పళ్ళు, బ్రెడ్, పౌష్టిక ఆహారాన్ని అందించారు. అనంతరం దళిత చర్మకారి వృత్తి చేసుకునే వ్యక్తితో బారీ కేకు కటింగ్ చేశారు. అల్లూరి సీతారామరాజు డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ భారత్ శ్రమదానం నిర్వహించారు. పెద్దబొడ్డేపల్లిలో గల బాలసధన్ లో విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు అందించారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ గారి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని సేవ, శ్రమదానం మరియు గ్రీన్ ఆంధ్ర – క్లీన్ ఆంధ్ర, దళిత, గిరిజన గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలని పిలుపు నివ్వడం జనసైనికులకు ఎంతో ఉత్సాహాన్ని ఇచ్చిందని తెలిపారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా, స్వరాజ్య సాదనే సంకల్పంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వికసిత భారత్ – వికసిత ఆంధ్రప్రదేశ్ దిశగా కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పట్టణ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, పెనుబోతుల నాగు, కొత్తకోట రామశేఖర్, చిరంజీవి శ్రీను, పైడి సతీష్, శానాపతి శేషు, జనసైనికులు పాల్గొన్నారు.






# రైతుల పాలిట ఆపద్బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి

### వైసిపి మండల అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీపీ బోయిన కుమారి







గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2

రైతుల పాలిట ఆపద్బాంధవుడు, అపర భగీరథుడు దివంగత నేత, మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి అని గూడెం కొత్త వీధి మండల వైసిపి అధ్యక్షుడు బొబ్బిలి లక్ష్మణ్ అన్నారు. సోమవారం వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతిని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎంపీపీ బోయిన కుమారి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు, దామనాపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎంపీపీ బోయిన కుమారి మాట్లాడుతూ మనసున్న మహారాజు, ప్రజలు మెచ్చిన నాయకుడు, ఓటమి ఎరిగని ధీరుడు, రైతుల కోసం ప్రాజెక్టులు నిర్మించిన అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని రైతుల సంక్షేమం కొరకు, అభివృద్ధి కొరకు లేని కృషి చేశారని కొనియాడారు. మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రామకృష్ణ మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన 108, 104, ఆరోగ్యశ్రీ, ఫీజు రిమెంబర్ మెంట్ ఇలా అనేక సంక్షేమ పథకాలు ఆయన ప్రారంభించారని ఆయన సేవలు కొనియాడదగినవని అన్నారు. వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసిన వారిలో స్థానిక సర్పంచ్ కొర్ర సుభద్ర, వైస్ ఎంపీపీ లోత దేవుడు,జరెల ఎంపీటీసీలు లోవ కుమారి, ఈశ్వరమ్మ, కో ఆప్షన్ దావూద్, వైసిపి నాయకులు అరుణ్ కుమార్, గిరి ప్రసాద్, మజీద్,లంబసింగి రమేష్,శ్రీరాములు,కంకిపాటి రామారావు,నారాయణ, పండు, బోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ తెలుగు నేలపై చెరగని జ్ఞాపకం

### పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు

స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి/ జి.మాడుగుల,పెన్ పవర్ సెప్టెంబర్ 2

అల్లూరి సీతారామరాజు జిల్లా జి. మాడుగుల మండల కేంద్రంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మరపురాని మహానేత జనహృదయ నేత అపర భగీరథుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు ముఖ్యఅతిథిగా విచ్చేసి వైఎస్ఆర్ చిత్రపటాన్ని పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ వైయస్సార్ లేకపోవటం తెలుగు రాష్ట్రలకు తీరని లోటు అని, ఆయన తెలుగు ప్రజలకు ఒక భరోసా,అభివృద్ధి సంక్షేమానికి చిరునామా.రైతులకు జల యజ్ఞం, ఉచిత విద్యుత్ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ 108,104,వాహనాల ఆరోగ్యశ్రీ ద్వారా పేదలకు ఉచిత వైద్యం ఇలా అనేక సంక్షేమ ఫలాలు అందించిన మహానీయుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని గుర్తు చేశారు.జనం గుండెలో నిండిన దేవుడు దిగువంగత నేత డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి అని,ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన మహా నాయకుడాయన అన్నారు.పేదవాడు ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన,మాట తప్పని మడమ తిప్పని గుణంతో ఆయన ప్రజల



గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నూర్మని మత్స్యకొండం నాయుడు, స్థానిక సర్పంచ్ కిముడు రాంబాబు, లువ్వసింగి ఎంపీటీసీ గబ్బడి సన్యాసి దొరా ,స్థానిక ఎంపీటీసీ మత్స్యరాస విజయకుమారి, సింగర్భా ఎంపిటిసి పాంగి చిట్టిబాబు, సర్పంచ్ బాలన్న, వంజరి సర్పంచ్ మధు, ఎంపిటిసి అచ్చిబాబు,సోలభం మాజీ సర్పంచ్ రమణ,పాడేరు అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ సాగిన లక్ష్మణ పడాల్, సీనియర్ నాయకులు సిర్మా పండన్న, పాంగి రామకృష్ణ,మన్మధరావు,సోమలింగం,నీలమ్మ, వరలక్ష్మి, బాలయ్య పడాల్, భాస్కర రావు,తుబురు బాలన్న, రమణ ,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చీరస్థాయిగా నిలిచిన నాయకుడు రాజశేఖరెడ్డి



కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 2

పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు వై ఎస్ రాజశేఖర్ రెడ్డి అని పలువురు వై సీపీ నాయకులు కొనియాడారు. మండలంలోని నల్లగొండ లో రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వై ఎస్ విగ్రహానికి ఎంపీపీ బడుగు రమేష్ బాబు, జడ్పిటీసీ నూకరాజు వైస్ ఎంపీపీ అప్పన వెంకటరమణ, అధ్యక్షులు బాబులు, మాజీ ఏఎంసి చైర్ పర్సన్ రాజులమ్మ, సీనియర్ నాయకుడు గాడి సత్యనారాయణ బి సి డైరెక్టర్ నాగమణి తదితర ఆధ్వర్యంలో విగ్రహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వై ఎస్ ప్రజలకు అమలు చేసిన శాశ్వతమైన పథకాలను కొనియాడారు.ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యా తో పాటు అనేక ప్రజలు గుర్తుండిపోయే పథకాలు అమలు పై ఈ కార్యక్రమం లో కొనియాడారు.వై ఎస్ వర్ధంతి వేడుకలు శరభన్నపాలెం, నడింపాలెం, కంటారం, అంతాడ, తదితర ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రెగటి ముసిలినాయుడు, కన్వీనర్ బండి సుధాకర్, జంపా రాజకుమారి, తదితరులు పాల్గొన్నారు.

## జనం మెచ్చిన నాయకుడు వైయస్సార్‌కి ఘన నివాళి



గాజువాక:పెన్ పవర్,సెప్టెంబర్ 02

జీవీఎంసీ 65 వ వార్డు మెయిన్ రోడ్డు కాకతీయ కూడలిలో గల వైస్సార్ విగ్రహం వద్ద వైయస్సార్ సిపి 65 వార్డు అధ్యక్షుడు మద్దాల అప్పారావు, నగిరి శెట్టి శ్రీను, హీరోతి గణేష్ అధ్యక్షతన దివంగత మాజీ ముఖ్యమంత్రి డా”వై.ఎస్.రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా వైసీపీ శ్రేణులు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి, గాజువాక మాజీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి, వైఎస్ఆర్సిపి 64వ వార్డు ఇంచార్జ్ ధర్మాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. అనంతరం వైస్సార్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మాట్లాడుతూ జనం గుండెల్లో



వైఎస్ రాజశేఖరరెడ్డి రూపం సజీవంగానే ఉంటుందని చిన్నారి గుండెకు చిల్లుపడితే లక్షలాది రూపాయలు వెచ్చించి నిండు నూరేళ్ల జీవితాన్ని ఇచ్చిన మహానేతని పండుటాకులకు పెద్ద కొడుకై వారి సంరక్షణ బాధ్యత తీసుకున్న ప్రజల మనిషిగా ప్రపంచమంత ప్రేమను దక్కించుకున్ననేత మన వైస్సార్ అని నమస్తే చెల్లెమ్మా,నమస్తే అక్కయ్యా,నమస్తే అన్నయ్యా,నమస్తే తమ్ముడూ, నమస్తే..నమస్తే ప్రజల చెవుల్లో నేటికీ ఈ మాటలు ప్రతిధ్వనిస్తూనే ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో 66 వార్డు కార్పొరేటర్ మహమ్మద్ ఇమ్రాన్ డిసిఎంఎస్ఎస్ మాజీ చైర్మన్ చిన తల్లి,ఉంగరాల శ్రీను, పిట్ట రెడ్డి, అన్నవరం, రామలక్ష్మి, సన్యాసిరావు, మార్తపూడి పరదేశి, పళ్ళ పెంటారావు, వార్డు వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి రాష్ట్ర అభివృద్ధికి వైయస్సార్ సేవలు సిరస్మరణీయం

### నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి





విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 2

దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి దంపతులు ఆర్కే బీచ్ పార్క్ హోటల్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి మాజీ మంత్రి ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ మాజీ మంత్రి అమర్నాథ్ శాసనసభ్యులు కన్నబాబు గొల్ల బాబూరావు తిప్పల నాగిరెడ్డి ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి జడ్పీ చైర్ పర్సన్ సుభద్ర ఉత్తర నియోజకవర్గం డిప్యూటీ మేయర్లు కార్పొరేటర్లు తో కలిసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కి మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎంతో అభివృద్ధికి అనునిత్యం పాటుపడ్డారని, అలాగే విశాఖ అభివృద్ధి కి ఆయన కృషి ఎనలేనిదని, ఆయన కృషితో బి ఆర్ టి ఎస్ కారిడారు అభివృద్ధి జరిగిందని అనేక ఫ్లై ఓవర్లు విశాలమైన రోడ్లు విశాఖ తీర ప్రాంత అభివృద్ధి జరిగిందని, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అందించి పేద ప్రజల గుండెల్లో గుర్తుండిపోయారని కొనియాడారు.

## నాతవరం మండలంలో ఘనంగా వైయస్సార్ వర్ధంతి వేడుకలు...




నాతవరం పెన్ పవర్( సెప్టెంబర్ 2)


మండలంలో దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతిని సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రమైన నాతవరం మెయిన్ రోడ్ లో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి జడ్పిటిసి కాపారపు అప్పలనర్స,సర్పంచ్ గొలగాణి, మాజీ మండల పార్టీ అధ్యక్షులు పైల పోతురాజు,ఉప సర్పంచ్ కరక అప్పలరాజు,ఎస్సీ



కాలనీలో వైసిపి నాయకులు చెక్కా జోగురాజు,ఎంపీటీసీ చెక్కా ప్రభావతి, వైసీపీ యువ నాయకులు కొండ్రు సునీల్, తాండవ జంక్షన్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షులు బండారు నాయుడు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సంక్షేమ ప్రదాత–అభివృద్ధి విధాత దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని భౌతికంగా దూరమైన ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని,ఆయన లేని లోటు ఎన్నటికీ తీర్చలేనిదన్నారు.ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పాడేరు లో ఘనంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు









**స్టాఫ్ రిపోర్టర్, పాడేరు,**
**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్02:**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో అరకు పార్లమెంట్, పాడేరు అసెంబ్లీ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలోఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.పాడేరు నియోజకవర్గంలో పవనోత్సవం...అంగరంగ వైభవంగా ప్రజలు మెచ్చిన కథానాయకుడు దేశం మెచ్చిన నాయకుడు పవన్ కళ్యాణ్. పర్యావరణ ప్రేమికుడు, ప్రకృతి సంరక్షకుడు జనసేన పార్టీ అధ్యక్షులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినం పురస్కరించుకొని పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పాడేరు నియోజకవర్గ కేంద్రంలో అట్టహాసంగా జనసేన పార్టీ అసెంబ్లీ పార్లమెంట్ ఇంచార్జీ వంపూరు గంగులయ్య ఆద్వర్యంలో జనసేనాని జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఆగస్టు 29 నుంచి పలు పర్యావరణ హితమైన మొక్కలు నాటడం వంటి కార్యక్రమాలు నియోజకవర్గం అంతట నిర్వహించారు.అలాగే సోమవారం పాడేరు పురవీధులలో ర్యాలీగా వెళ్తూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టడం జరిగింది.అదేవిధంగా జనసైనికుల ఆద్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ ద్వారా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడమైనది. ఈ సందర్భంగా గంగులయ్య మాట్లాడుతూ అలాగే జనసేన నాయకులు పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా నిండు ప్రాణాన్ని కాపాడే అదృష్టం పవన్ కళ్యాణ్ జన్మదినం రోజు రావడం మా అదృష్టం అని ఇటువంటి అవకాశం వచ్చినందుకు ఆనందం వ్యక్తం చేశారు..పాడేరు పరిశుభ్రంగా వుండేందుకు అహర్నిశలు శ్రమించే పారిశుధ్య కార్మికులు సుమారు 20 మందికి గాను వారి చేసిన సేవలకు గుర్తింపు గాను వారికి దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించడం జరిగింది. అనంతరం పాడేరు అసెంబ్లీ మరియు అరకు పార్లమెంట్ ఇంచార్జ్ డా!! వంపూరు గంగులయ్య, జనసేన శ్రేణులు సమక్షంలో కేక్ కట్ చేసి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన శుభాకాంక్షలుతెలియజేశారు అలాగే ఈ వేడుకలలో నియోజకవర్గంలో జనసేన పార్టీ శ్రేణులు,నాయకులు,వీర మహిళలు అశేషంగా తరలివచ్చి పాల్గొన్నారు.

# ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్ 2**

జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ 56 వ జన్మదిన వేడుకలు సోమవారం మండలం లో పలు ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ మేరకుభారీ తుఫాన్ అయినప్పటికీ కొయ్యూరు మండలం రాజేంద్రపాలెం లో జనసేన నాయకుడుగూడెం లక్ష్మన్ సాగిన బుజ్జిబాబు, మహిళా అధ్యక్షురాలు భావన ల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పార్టీ కార్యకర్తలకు, మహిళాలు, ప్రజలకు పంపిణి చేసి పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమం పురస్కరించుకొని వృద్దులు, మహిళా లకు చీరలు పంపిణి చేశారు. మండలం లో ఆడాకుల, బకులూరు, రవాణాపల్లి, శరభన్నపాలెం, రత్నంపేట, నల్లగొండ, మాకవరం, మంప, తదితర ప్రాంతాల్లో కేక్ కట్ చేసి డిప్యూటీ సి ఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకల్లో పలు చోట్ల మొక్కలు నాటారు. ఈ పుట్టినరోజు కార్యక్రమం లో జనసేన నాయకుడు రాజేష్, ఉగ్గిన రవి, కాకర బాలరాజు, శ్రీనుబాబు, శేషుబాబు, సుధీర్ తదితర జన సైనికులు పాల్గొన్నారు.

# నేత్ర శస్త్ర చికిత్స వైద్య శిబిరం






**అరకులోయ పెన్ పవర్ 2**

మండల కేంద్రంలోని మాడగల పంచాయతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ ఎడ్యుకేటర్ భద్రయ్య ఆధ్వర్యంలో అప్పారావు ఆప్తలిక్ అధికారి ఫార్మసిస్ట్ సైతాన్ కుమార్ ప్రేమ్ కుమార్ ఆప్తలిక్ అధ్యక్షతన కంటి శాస్త్ర చికిత్స సోమవారం నిర్వహించారు. సుమారు 21 మందికి కంటి శాస్త్ర పరీక్ష నిర్వహించారు. సుమారు 100 కంటి శస్త్ర చికిత్సలు కొరకు తగరపువలన ఎన్నారై ఆసుపత్రిలో తరలించారు. మాడగడ వైద్యుడు మాట్లాడుతూ నేత్రదానం మహాదానమని మాడగడ పి.హెచ్సి హెల్త్ హెడ్యుకేటర్ మజ్జి.భద్రయ్య అన్నారు.సోమవారం అరకులోయ మండలంలోని మాడగడ పిహెచ్సి వద్ద 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు ప్రారంభించారు.అనంతరం కంటి డాక్టర్ అప్పారావు ఆధ్వర్యంలో చుట్టుపక్కల గ్రామాల నుంచి 100 మంది గిరిజనులకు కంటి పరీక్షలను నిర్వహించి 21 మందికి శస్త్ర చికిత్సల కోసం తగరపువలస ఎన్ఆర్ఐ ఆసుపత్రికి తరలించారు.ఈ కార్యక్రమంలో సైతాన్ ప్రేమ్, తదితరులున్నారు.

# ముంచంగిపుట్టులో ఘనంగా వైయస్ఆర్ 15వ వర్ధంతి

**వైఎస్ఆర్ బ్రతికి ఉంటే రాష్ట్రం విడిపోయేది కాదు.**

**సంక్షేమ ప్రదాత - అభివృద్ధి ప్రధాత.**

**వైఎస్ఆర్ ప్రవేశ పెట్టిన పథకాల ద్వారా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారు.**





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

ముంచంగిపుట్టు మండల కేంద్రంలో సోమవారం వైఎస్ఆర్ 15వ వర్ధంతిని ఘనంగా జరిగాయి. మండల ఎంపీపీ అరిసెల సీతమ్మ ఆధ్వర్యంలో మండల సర్పంచ్లు పోరం అధ్యక్షులు వెంగడ రమేష్ అధ్యక్షతన జరిగిన వైఎస్ఆర్ 15వర్ధంతిలో వైసిపి నేతలు నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉన్న వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు వైసిపి నేతలు మాట్లాడుతూ..దేశంలో ఎక్కడా లేనివిధంగా వైఎస్ఆర్ పాలన అందించారని, ఇందిరమ్మ ఇల్లులు, ఆరోగ్యశ్రీ, ఫిజురియంబర్స్మెంట్, 108,104 వాహనాలు పేదలకు అందుబాటులోకి తెచ్చారని, రైతుల రుణమాఫీ చేశారన్నారు.ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా రాష్ట్రాన్ని అన్ని రంగాలు అభివృద్ధి చేయడమే కాక ప్రజా సంక్షేమానికి ఊపిరి పోసారన్నారు. వైఎస్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేద ప్రజల అభ్యున్నతికి ఎంతగానో దోహదం చేశాయన్నారు.ఫీజురీయింబర్స్మెట్, ఆరోగ్యశ్రీ వంటి పథకాల ద్వారా పేదలకు అండగా నిలిచారన్నారు. ముస్లిం మైనారిటీల అభివృద్ధి కోసం రిజర్వేషన్లను ప్రవేశపెట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించారన్నారు. అటువంటి గొప్ప మహనీయుడు మన మధ్య లేకపోయినప్పటికీ ఆయన ప్రవేశపెట్టిన పథకాల ద్వారా ప్రజల మనసుల్లో ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచే ఉంటారని కొనియాడారు. వైఎస్ఆర్ బాటలోనే ఆయన తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పయనించి సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెళ్లారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం హామీలు గుప్పించిందే గానీ నేటికీ ఏ ఒక్కటి అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి తన హయాంలో ఇచ్చిన మాటను తూచా తప్పకుండా నెరవేర్చారని పేర్కొన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి రెండవసారి అధికారం చేపట్టిన రెండు మూడు నెలలకే మరణించడం బాధాకరమన్నారు. నేటికీ ఆయన బ్రతికి ఉంటే రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందేదన్నారు. అసలు రాష్ట్రమే విడిపోకుండా ఉండేదన్నారు. గతంలో ఎంతోమంది మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించారని అయితే వైఎస్సార్ అందించిన పాలన ఏ ముఖ్యమంత్రి చెయ్యలేదని పేర్కొన్నారు. పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేసిన మహనీయుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఎన్నికల వాగ్దానాలతో పాటు చెప్పనివి కూడ ఎన్నో క్షేమ పథకాలు ప్రవేశపెట్టి పేద ప్రజల అభ్యున్నతికి పాటు పడ్డారని పేర్కొన్నారు. ఆయన మరణించడం దురదృష్టకరమన్నారు. వైఎస్ ఆశయాలను ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందుకు తీసుకువెళ్లి ఆంధ్ర రాష్ట్రాన్ని సంక్షేమ రాజ్యంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. పేద ప్రజలకు ఎవరైతే సహాయ సహకారాలు అందిస్తారో అటువంటి ప్రభుత్వాలను ప్రజలు ఎప్పటికీ గుర్తించుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ సిరగం భాగ్యవతి, అల్లూరి జిల్లా జెసిఎస్ కోఆర్డినేటర్ అరబీరు జగబంధు, పంచాయతీల సర్పంచులు నీలకంఠం, గంగాధరం, బాబురావు, నర్సింగ్ రావు ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, గణపతి సీనియర్ నాయకులు జెవివిఎన్ మూర్తి ,నానిబాబు, పాపారావు, మోదకొండయ్య (మాస్టారు), విజయలక్ష్మి, జగన్నాథం, సన్యాసిరావు, తిరుపతి రావు, ధనుర్జ్, బాబురావు, అప్పారావు, రాజారావు, తిరుపతిరావు, పిత్ బాస్, దేవ, సాధురం, రాంప్రసాద్,దాసు, బుద్ధ, జగన్నాథం పడాల్, చంద్రుబాబు, జోగారావు, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలి

**-సిపిఐ దేశవ్యాప్త ఆందోళనలు**



**నర్సీపట్నం, పెన్ పవర్ (సెప్టెంబర్ 02)**

భారత కమ్యూనిస్ట్ పార్టీ దేశ వ్యాప్తంగా చేస్తున్న ఆందోళనలో బాగంగా సోమవారం ఉదయం నర్సీపట్నంలో ఆర్డీవో కార్యాలయం వద్ద ఆందోళన చేశారు. పార్టీ నాయకులంతా తమ డిమాండ్ల సాధనకు నినాదాలు చేశారు. జిల్లా కార్యదర్శి బాలేపల్లి వెంకటరమణ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని అన్నారు. పెరిగిన గ్యాస్ , పెట్రోల్ , డీజిల్ ధరలు నియంత్రించాలని డిమాండ్ చేశారు. కేరళ తరహాలో నిత్యవసర సరుకులు రేషన్ డిపోల్లో సబ్సిడీపై ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో రామునాయుడు, జి.గురుబాబు, వి.అర్జునరావు, కొండలరావు, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# వై.ఎస్.ఆర్. వర్ధంతి, అన్న సమా రాధన

**ముఖ్య అతిథిగా పాల్గొన్న కె కె రాజు**






విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 02

దివంగత ముఖ్యమంత్రి, మహానేత శ్రీ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి వర్ధంతి సందర్భంగా వైసీపీ నాయకులు మాజీ కార్పొరేటర్ మువ్వల పోలరావు, మువ్వల సంతోష్ ఆధ్వర్యంలో పావని ఇన్స్టిట్యూట్ ఫర్ మల్టిపుల్ హ్యాండీక్యాప్డ్ అండ్ స్పాస్టిక్స్ లో అన్న సమరాధన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాఖ ఉత్తర నియో జకవర్గం సమన్వయకర్త శ్రీ కె.కె రాజు గారు పాల్గొని అక్కడ ఉన్న వికలాంగులకు అన్నవితరం చేశారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం నాయకులు ఏం.సునీల్, సమ్మెట్ల వెంకటేష్, రాజు, శ్రావణ్, అశోక్, శ్రీను, మరియు వైస్సార్సీపీ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# పేటలో ఘనంగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు





పాయకరావుపేట పెన్ పవర్ సెప్టెంబర్ 3

పాయకరావుపేటలో రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు పాయకరావుపేట జనసేన ఇంచార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈమెరకు పార్టీ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అమ్మాయిలకు పంపిణీ చేశారు. తద్వారా ఈ కార్యక్రమానికి మాజీ గ్రంథాలయ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుండే వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని గ్రామాల అభివృద్ధి కోసం ఆగస్టు 15వ తేదీన అన్ని పంచాయతీలలో మువ్వనలు జెండా రెపరెపలాడాలని పంచాయతీకి పదివేలు మేజర్ పంచాయతీ 25000 చొప్పున విడుదల చేసి అందరూ పాల్గొని స్వతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు కృషి చేసినటువంటి వ్యక్తి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అని అన్నారు. అదేవిధంగా నాయకులు గెడ్డం బుజ్జి మాట్లాడుతూ అందరు మంచి కోరే రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని కౌలు రైతులను ఆదుకున్న ఘనత పవన్ కళ్యాణ్ కి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో ఎన్డీఏ కూటమి మద్దతుతో ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ప్రమాణ స్వీకారం చేయడానికి సిద్ధంగా ఉన్నారని సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.


# విక్టరీ ఎట్.సి .మెమోరియల్ స్థూపం పై లేజర్ షో ప్రదర్శన అద్భుతం

**-విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం.భరత్**









**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 2. :**

విశాఖ నగర సముద్ర తీర ప్రాంతంలో విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్తూపం పై ఈస్టరన్ నావెల్ కమాండ్ యొక్క వీరోచిత యుద్ధ విజయాలకు సంబంధించి అద్భుతమైన లేజర్ షోను ఈస్టన్ నేవెల్ కమాండ్, జీవీఎంసీ సంయుక్తంగా నిర్వహించిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుందని విశాఖ పార్లమెంట్ సభ్యులు ఎం .భరత్ సోమవారం పేర్కొన్నారు. భారత నౌకా దళ చీఫ్ నేవల్ కమాండర్ రాజేష్ పెండార్కర్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ తూర్పు నౌకాదళ అద్భుత విజయాల పరంపరను ప్రదర్శన రూపంలో ఈ లేజర్ షో ద్వారా విశాఖ నగర సముద్ర తీర ప్రాంతంలో విక్టరీ ఎట్ సి మెమోరియల్ స్థూపంపై ఈస్టర్న్ నేవల్ కమాండ్ మరియు జీవీఎంసీ సం యుక్తంగా ప్రతివారం ప్రద ర్శించేందుకు ప్రణాళికలు చేపట్టడం జరిగినదని, ఇటువంటి చరిత్ర కలిగిన అద్భుత విజయాలను విశాఖ నగర ప్రజలు, విహార యాత్రికలకు ,లేజర్ షో ద్వారా ఇంగ్లీషు, తెలుగులో కూడా త్వరలో ప్రతివారం ప్రదర్శించ బడుతుందని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి, తూర్పు నియో జకవర్గ శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, శాసనమండలి సభ్యులు వరుదు కళ్యాణి, విశాఖ పోలీస్ కమిషనర్ ఎస్. భాగ్చి, నేవెల్ అధికారులు ,జీ.వీ.ఎం.సీ అధికా రులు, తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి

### జనసేన వీర మహిళ నారపరెడ్డి పద్మ





**పాయకరావుపేట సెప్టెంబర్ 3**

రానున్న వినాయక చవితి సందర్భంగా ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ దృష్టిలో ఉంచుకొని మట్టి విగ్రహాలను పూజించాలని జనసేన వీర మహిళ నారపరెడ్డి పద్మ జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం బుజ్జికి, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్, జనసేన పార్టీ నాయకులు తోట నగేష్ లకు వినాయకుని మట్టి విగ్రహాన్ని అందజేశారు. ఈ మేరకు భక్తులందరూ వినాయకుని మట్టి విగ్రహాలు పూజించి నిమజ్జనం చేయటం వలన పర్యావరణాన్ని కొంతైనా కాపాడినర అవుతామని ప్రతి ఒక్కరు కూడా పర్యావరణం కోసం తమ వంతు సహాయం అందించాలని మట్టి విగ్రహాలని పూజించాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

# పేదల పెన్నిధి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి



**పాయకరావుపేట సెప్టెంబర్ 3**

పేదల పెన్నిధి స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని పాయకరావుపేట వైయస్సార్ పార్టీ ఇన్చార్జ్ కంబాల జోగులు పేర్కొన్నారు. ఈ మేరకు స్థానిక పంచాయతీ ఎదురుగా గల స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసిన ఘనత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కి దక్కుతుందని అదేవిధంగా 108, ఆరోగ్యశ్రీ, పింఛన్లు పంపిణీ, వైయస్సార్ కాలనీలు, పేదలకు ఇల్ల పట్టాలు, అనేటువంటి కార్యక్రమాలు రాష్ట్రంలో తీసుకొచ్చి నిరుపేదల పక్షాన దేవుడైన వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది స్వర్గీయ డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిక్కల రామారావు, జడ్పిటిసి లంక సూరిబాబు, ప్రచార కమిటీ నాయకులు దగ్గుపల్లి సాయిబాబా, సీనియర్ నాయకులు దనిశెట్టి బాబురావు, మంగవారం సర్పంచ్ వంగలపూడి రామారావు, మా సాహెబ్ పేట సర్పంచ్ గెడ్డమూరి శ్రీనివాసరావు, బీసీ నాయకులు కేసనకుర్తి సత్తిబాబు, నెలపర్తి నాగరాజు, వేమగిరి లక్ష్మణరావు, డక్కుమల్ల చిన్న,తుమ్మలపల్లి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# కసిమిలో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



**గొలుగొండ, పెన్ పవర్ (సెప్టెంబర్ 02)**

జనసేన పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మండలంలోని కసిమి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రజలకు గేదెల రామకృష్ణ ఆధ్వర్యంలో నిత్యవసరాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ రాజాన వీర సూర్యచంద్ర మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. వర్షాలతో ఇబ్బందులు పడుతున్న గిరిజన ప్రాంత ప్రజలకు ఆసరాగా ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు గండెం దొరబాబు, గొలుగొండ మండల యూత్ అధ్యక్షులు వాసు వెంకటేష్, బోయిన చిరంజీవి, ఐటీడీపీ అల్లు నరేష్, కసిమి పంచాయతీ అధ్యక్షులు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఎమినిటి కార్యదర్శులు విధులు సక్రమముగా నిర్వర్తించండి

### జీ.వీ.ఎం.సీ కమిషనర్ పి.సంపత్ కుమార్





**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 02**

వార్డు సచివాలయ ఎమినిటి కార్యదర్శుల వద్ద సచివాలయం పరిధిలోని వివరాలు పూర్తిగా తెలిసి ఉండడంతో పాటు విధులు సక్రమముగా నిర్వర్తించాలని జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్ ఆదేశించారు. సోమవారం వి.ఎం.ఆర్. డి.ఎ.హెరీనా చిల్డ్రన్ థియేటర్ లో నగర పరిధిలో ఎమినిటి కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీ.వీ.ఎం.సీలో ఇంజినీరింగ్ విభాగం పెద్ద సైన్యమే ఉన్నా ప్రతి ఒక్కరూ సరిగా క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లడం లేదని, అందువలన వారికి సచివాలయం పరిధిలో ప్రజల మౌలిక వసతుల పై అవగాహన లేకపోతుందని తెలిపారు. వార్డు సచివాలయ పరిధిలో ఎన్ని వీధి దీపాలు ఉన్నాయి ఎన్ని వెలగలేదు ఎన్ని వెలుగుతున్నాయి, అలాగే బిటి, సిసి రోడ్ల విస్తరణ, గెడ్డలు, కాలువలు, యు.జి.డి కనెక్షన్ల వాటి విస్తీరణ, మురుగు పోయే దిశ, ఖాళీ ప్రదేశాలు, తాగునీరు కనెక్షన్లు మొదలైన పూర్తి వివరాలు తెలిసి ఉండడంతోపాటు అవి మరమ్మతులు అయినట్లుయితే వాటికి అయ్యే నిర్వహణ ఖర్చు అంచనాలుతో సిద్ధంగా ఉంచుకోవాలని, పై అధికారులు వచ్చినప్పుడు వెంటనే అడిగిన విషయాలు చెప్పగలిగేలా ఉండాలని ఆదేశించారు. రోడ్లు వేసేటప్పుడు ప్రతి ఎమినిటి కార్యదర్శి ఇంజనీరింగ్ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలన సరిగా చేయడం లేదని నూతనంగా నిర్మించిన రోడ్లపై నీరు నిల్వ కనిపిస్తుందని ఇటువంటి పొరపాట్లుకు తావివ్వకుండా చూడాలని ఆదేశించారు. కాలువలు, గెడ్డలు పై తాగునీటి పైపులైన్లు క్రాసింగ్లను గుర్తించి వాటిని సరి చేయాలని, యూజీడి కనెక్షన్లు ఉన్న ప్రాంతాలలో వాటి కనెక్షన్లు తీసుకునేలా ఆ ఇంటి యజమానులకు అవగాహన కల్పించా లని కార్యదర్శులను కమీషనరు ఆదేశించారు. నగరంలో 39 కాలువల ద్వారా మురుగు, వ్యర్థాలు నేరుగా సముద్రంలో కలుస్తున్నాయని, ఎస్టీపీలు తయారయ్యే వరకు వ్యర్థాలను నిరోధించేందుకు ఆయా ప్రాంతాలలో గెడ్డలపై జాలీలు అమర్చి నీరు మాత్రమే సముద్రం లో కలిసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. రాత్రి 6 గంటల నుండి 9 గంటల వరకు సచివాలయం పరిధిలో ఎన్ని వీధిలైట్లు వెలుగుతున్నాయో ప్రతిరోజు క్షేత్రస్థాయి పరిశీలన చేసి వీధిలైట్లు ఎన్ని వెలగలేదో ఆ వివరాలను కాంట్రాక్టరు, అధికారులకు తెలియపరచి సరిచేయాలన్నారు. ఖాళీ ప్రదేశాలలో ఆక్రమణలు లేకుండా అలాగే వ్యర్థాలు వేయకుండా ఉండేందుకు ఆ ప్రాంతంలో ప్రహరీకి బదులు చిక్కటి గ్రీన్ ఫెన్సింగ్ ఏర్పాటు చేసేలా అంచనాల సిద్ధంగా ఉంచుకోవాలని కార్యదర్శులకు కమిషనర్ ఆదేశించారు. మరో 3 లేదా 4 రోజులలో సమావేశము ఏర్పాటు చేస్తానని, అప్పటికి మీ పరిధిలోని ప్రతీ సమస్య పూర్తిగా తెలిసివుండడం తో పాటు ప్రజల నుండి వచ్చే అర్జీలు పెండింగు వుండరాదని హెచ్చరించారు. ముందుగా జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్ ఎమినిటి కార్యదర్శుల విధులు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ సమీక్షలో జీ.వీ.ఎం.సీ పరివేక్షక ఇంజినీర్లు, కార్యనిర్వాహక ఇంజినీర్లు, ఉపకార్య నిర్వహక ఇంజినీర్లు, సహాయక ఇంజినీర్లు, ఎమినిటి కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# దివంగత ముఖ్యమంత్రి, మహానేత, స్వర్గీయ 15 వ వర్ధంతి

### జి.వి.ఎం.సి. నగర మేయర్ హరవెంకట్ గొలగాని



**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 02**

డా.వై.యస్.రాజశేఖరరెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా,జి.వి.ఎం.సి. నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి నిర్వహణ లో పార్క్ హోటల్ జంక్షన్ (బీచ్ రోడ్డు) లో ఉన్న వై.యస్.రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద డా.వై. యస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి కార్యక్రమంజ జరిగింది..ఈ కార్యక్రమానికి ఆ.ప్ర రాష్ట్ర శాసన మండలి ప్రతిపక్ష నాయకులు బొత్స సత్యనారా యణ, రాష్ట్ర మాజీ మంత్రులు గుడివాడ అమర్నాథ్, కురసల కన్నబాబు , డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి , జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, భాగ్యలక్ష్మి , జిల్లా పరిషత్ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర, పార్లమెంట్ సభ్యులు గొల్ల బాబురావు, శాసన మండలి సభ్యులు వరుదు కళ్యాణి, పండుల రవీంద్ర బాబు, కుంభ రవిబాబు, శాసన సభ్యులు రేగం మత్స్య లింగం , సమన్వయ కర్తలు కే.కే రాజు, మాజీ పార్లమెంటు సభ్యులు గోడేటి మాధవి శాసనసభ్యులు తైనాల విజయ కుమార్, తిప్పల గురుమూర్తి రెడ్డి , చింతలపూడి వెంకటరామయ్య,రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి రవి రెడ్డి, డిప్యూటీ మేయర్లు జియ్యని శ్రీధర్ , కట్టమూరి సతీష్ నియోజకవర్గ పరిశీలకులు మొల్లి అప్పారావు, మాజీ చైర్మన్లు పి . వి.స్.యన్.రాజు (వుడా రవి), పిల్లా సుజాత సత్యనారాయణ, పెర్ల విజయ్ చంద్ర, బొల్లవరపు జాన్ వెస్లీ, రాష్ట్ర పార్టీ కార్యదర్శులు నడిపిన కృష్ణంరాజు, పార్టీ ముఖ్య నాయుకులు డాక్టర్ సిఎంఎ జహీర్ అహ్మద్, రవి రాజు, రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు దేవరకొండ మార్కండే యులు, లింగం శీను , రాష్ట్ర పార్టీ మరియు అనుబంధ విభాగాల ఉప అధ్యక్షులు ద్రోణం రాజు శ్రీనివాస్, పేడాడ రమణి కుమారి, మాధవి వర్మ, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఆళ్ల శంకర్రావు, కార్పొరేట ర్లు కొండబాబు, స్వాతి దాస్, అనిల్ రాజు , మువ్వల లక్ష్మి , పద్మా రెడ్డి, బిపిన్ కుమార్ జైన్, తోట పద్మావతి , చెన్న జానకి రామ్, నాగేశ్వరా వు, వరప్రసాద్, రెయ్యి వెంకటరమణ, వాణి నానాజీ, పివి సురేష్, మహమ్మద్ ఇమ్రాన్, జోన్లు అనుబంధ విభాగల ఇన్ చార్జు పీలా నాగ వెంకట లక్ష్మి (మహిళా ) %ఈష్ట్ర%. తుల్లి చంద్ర శేఖర్ రావు (బీ.సీ) అల్లంపలి రాజు బాబు (ఎస్.సి) వంకాయల మారుతీ ప్రసాద్ ( సాంస్కృతిక ) అనుబంధ విభాగల అధ్యక్షులు ఆడ్డాల కృపా జ్యోతి ( మహిళా ) బోని శివ రామ కృష్ణ ( ఎస్.సి ) పెంద్ర అప్పన్న( ఎస్.టి ) వానపల్లి ఈశ్వర్ రావు (వాణిజ్య ) బోండా ఉమామహేశ్వర రావు (ఐ.టి) తిప్పల వంశీ రెడ్డి( సోషల్ మీడియా) మేడిది ఆనంద్ ప్రసాద్ (న్యాయ) సకలభక్తుల ప్రసాద్ రావు ( బి.సి) రాష్ట్ర, జిల్లా, మండలం మరి క్లస్టర్ పార్టీ , అనుబంధ కమిటీ సభ్యులు , పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ఉప ముఖ్యమంత్రి జన్మదిన సందర్భంగా

# రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు

### ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్

### -వైయస్ జగన్మోహన్ రెడ్డిని పాతాళానికి తొక్కేస్తానని చెప్పిన ఏకైక మగాడు పవన్ కళ్యాణ్

### కందుల నాగరాజు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

### -తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ -భారీ అన్న సమారాధన





**విశాఖ సిటీ, పెన్ పవర్,: సెప్టెంబరు 02**

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా జీ.వీ.ఎం.సీ 32 వ కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో మెగా మెడికల్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాఖ దక్షిణ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన సందర్భంగా గడిచిన నాలుగు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ఇదే క్రమంలో సీతమ్మ పేట లోని జనసేన కార్యాలయంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన వచ్చిందన్నారు. మొత్తం 650 మంది స్వచ్ఛందంగా తరలివచ్చి రక్త దానం చేశారన్నారు. రాష్ట్రంలో పేదలందరినీ అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. విశిష్ట అతిథిగా హాజరైన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ మాట్లాడుతూ.. కంటి వైద్య శిబిరంతో పాటు అన్ని రకాల వైద్య పరీక్షల నిర్వహణకు ప్రత్యేక క్యాంప్ ఏర్పాటుచేసిన కందుల నాగరాజు అభినందనీయులన్నారు. ఇదిలా ఉండగా వైయస్ జగన్మోహన్ రెడ్డిని పాతాళానికి తొక్కేస్తానని చెప్పిన ఏకైక మగాడు పవన్ కళ్యాణ్ మాత్రమేనని ప్రస్తావించారు. తెలుగుదేశం – జనసేన – బీజేపీ నేతృత్వంలో రాష్ట్రం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఇటు విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ నేతృత్వంలో నియోజకవర్గంలో పూర్తిస్థాయిలో అభివృద్ధిని సాధించడమే కాకుండా ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ మెగా వైద్య శిబిరంతో పాటు 5000 మొక్కలను నాటి పచ్చదనాన్ని పెంపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పవన్ కళ్యాణ్, విశాఖ దక్షిణ నియోజకవర్గం వంశీకృష్ణ నేతృత్వంలో అన్ని రంగాలలోనూ అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఈ సందర్భంగా నాగరాజు కార్యాలయం వద్ద భారీ అన్న సమారాధనను ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శాలివాహన్, దుర్గారెడ్డి, నారా నాగేశ్వరరావు, కందుల రాజశేఖర్, కందుల కృష్ణ, జనసేన యువనాయకులు బద్రీనాథ్ కేదార్నాథ్, బి సునీల్ డా సురేష్ , వానికాలజిస్ట్ డాక్టర్ భారతీదేవి, డెంటల్ డాక్టర్ బి.రమేష్, ఐ స్పెషలిస్ట్ డాక్టర్ షణ్ముఖ, జనరల్ మెడిసిన్ డాక్టర్ జి.గణేష్, ఈ మెగా మెడికల్ క్యాంపులో సియాన్ క్యాన్సర్ క్లినిక్, ఓమ్ని ఆర్కే హాస్పిటల్, వి డెంటల్, వాసన్ ఐ కేర్ వారి ఆధ్వర్యంలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్య లో ప్రజలు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆదర్శమూర్తి వైయస్ రాజశేఖర్ రెడ్డి

### సర్పంచ్ వనపల కాసులమ్మ



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం వంచుల పంచాయతీ కేంద్రంలో స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ ఆధ్వర్యంలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి ఎంతోమందికి ఆదర్శమూర్తి అని, అపర భగీరథుడని, పేద బడుగు బలహీన వర్గాల వారికి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి సుపరిపాలన అందించిన గొప్ప వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు వనపల రాజేష్, లొంజా గణపతి,గంగరాజు, ఉప సర్పంచ్ శ్రీధర్, సత్తిబాబు, రఘురాం ఇతర వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# చింతపల్లి లో పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### రక్తదానం, అన్నదానం, మొక్కల పంపిణీ లను చేపట్టిన జనసైనికులు



**చింతపల్లిసెప్టెంబర్ 2 పెన్ పవర్**

వివిధ సేవా కార్యక్రమాలే లక్ష్యంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను చింతపల్లిలో జనసైనికులు, ఆయన వీరాభిమానులు ఘనంగా నిర్వహించారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసిన జనసైనికులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని రక్తదానం, డొక్కా సీతమ్మ పేరున అన్నదానం, మొక్కల పంపిణీ వంటి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. యువత మునుపెన్నడూ లేని విధంగా రక్త దానం చేసేందుకు ముందుకు వచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జనసేన రాష్ట్ర యూత్ అధ్యక్షుడు ముక్క శ్రీనివాసరావు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలకు కేరాఫ్ అడ్రస్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ అని అన్నారు. పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్, జన సైనికులు, వీర మహిళలు కలిసి ఆయన పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని రాష్ట్రమంతటా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో మారు మూల ఏజన్సీ ప్రాంతమైన చింతపల్లిలో కూడా ఇంతటి గొప్ప సేవా కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. నేటి యువతే రేపటి నాయకులని అన్నారు. దేశ భవిష్యత్ కోసం యువత రాజకీయాలలోకి రావాలని పిలుపునిచ్చారు. డిప్యూటీ సీఎం, పంచాయితిరాజ్ శాఖ మంత్రి అయిన పవన్ కళ్యాణ్ పాలనలో పంచాయతీల అభివృద్ధి కొత్త పుంతలు తొక్కనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు వంతల బుజ్జిబాబు, జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారాం, గాజుల శ్రీను, సుర్ల వీరేంద్ర, తాటిపాకల రమేష్, దూనబోయిన రమణ, తాడి రమణ, గద్దం నాని, దూనబోయిన నాగు, పండు, ఈశ్వరరావు, ఉగ్రంగి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల సింగిల్ విండో విధానం





**విశాఖ సిటి, పెన్ పవర్, సెప్టెంబర్ 02**

సింగిల్ విండో విధానం గణేష్ ఉత్సవాల అనుమతులను సులభంగా పొందడం కోసం నగరంలో జి.వి.ఎం.సి, ఏపీ.ఈపీ.డీసీ.ఎల్, ఫైర్, పొల్యూషన్, పోలీస్ డిపార్ట్మెంట్ ఉన్నతాధికా రులు మరియు గణేష్ మండపం నిర్వాహకు లతో పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సమీక్ష సమావేశం నిర్వహించిన నగర పోలీస్ కమిషనర్ డా. శంకబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్.ఆంధ్రప్రదేశ్ ప్రభు త్వం వినాయక చవితి పండుగ సందర్భంగా వినాయక మండపం ఏర్పాటు చేయు నిర్వాహకుల కోసం ప్రత్యేకంగా ఒక సింగిల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకుని వచ్చిందని, ఇంతకు ముందు వినాయక మంటపం ఏర్పాటు కోసం ప్రజలు అగ్నిమాపక శాఖ, పురపాలక శాఖ, విద్యుత్ శాఖ మరియు పోలీసు శాఖల నుంచి నిరభ్యంతర (ఎన్.ఓ.సి) పత్రం తీసుకో వలసి ఉండేదని, దీనికోసం ప్రజలు ఆయా శాఖల చుట్టూ తిరగవలసి వచ్చేది. ప్రజల వెసులుబాటు కొరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఈ సింగిల్ విండో క్లియరెన్స్ విధానం రూపొందించి నదని సీ.పీ తెలియజేసారు. ప్రజలు గణేష్ ఉత్సవ.నెట్ అనే వెబ్సైట్ నందు గణేష్ మండపం ఏర్పాటు చేయదలచిన కమిటి సభ్యుల వివరాలు, మంటపం ఏర్పాటు చేయు ప్రదేశం, ఏ పోలీసు స్టేషన్ పరిధి లోకి వస్తుంది, విగ్రహం ఎత్తు, మంటపం ఎత్తు, విగ్రహ ప్రతిష్ఠ ఏ రోజు జరుగుతుంది, నిమజ్జనం ఎక్కడ ఏ సమయం లో చేస్తారు, ఏ వాహనం ద్వారా నిమజ్జనం చేస్తారు వంటి వివరాలను నమోదు చేసి దరఖాస్తు చేసుకోవాలి.దరఖాస్తు సంబంధిత పోలీసు స్టేషన్ ఎస్.హెచ్.ఓ.కి వెళ్తుంది. ఎస్.హెచ్.ఓ .ఆధ్వర్యంలో పురపాలక శాఖ, అగ్ని మాపక శాఖ మరియు విద్యుత్ శాఖల యొక్క సిబ్బంది ఒక బృందంగా ఏర్పడి మంటపం ఏర్పాటు చేయు ప్రదేశమును సందర్శించి ఏర్పాట్లను పరిశీలించి సానుకూలం గా ఉంటే క్యూఆర్ కోడ్ తో కూడిన నిరభ్యంతర పత్రం జారీ చేస్తారు. అనంతరం ఎస్.హెచ్.ఓ వాటిని పరిశీలించి వెంటనే నిరభ్యంతర పత్ర మును జారీ చేస్తారు.ఈ నిరభ్యంతర పత్రాన్ని ప్రింట్ తీసి గణేష్ మంటపంలో ఉంచవలెను. పోలీసువారు సందర్శన సమయములో %గస్త్ర% కోడ్ ని స్కాన్ చేసి తనిఖీ చేస్తారు.సి.పి మాట్లాడుతూ ఈ సంవత్సరము గణేష్ ఉత్సవాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించా లని నగర ప్రజలను కోరారు, గణేష్ మండపం నిర్వాహకులు రాత్రి సమయంలో తప్పనిసరిగా ముగ్గురు కంటే ఎక్కువ మంది సభ్యులు మండపంలో ఉండాలని తెలిపారు, లౌడ్ స్పీకర్లు ద్వారా అధిక సౌండ్ పెట్టి సీనియర్ సిటిజన్ లకు మరియు చుట్టూ పక్కల వారికి ఇబ్బంది కలగకుండా ఉండేలా చూసుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత ఎటువంటి లౌడ్ స్పీకర్లు కు అనుమతి లేదని మండపం నిర్వాహకులుకు తెలియజేశారు, రోడ్డులపై వెళ్ళే వాహనాలను అడ్డగించి డబ్బులు అడిగిన వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు, నిమజ్జనం సమయంలో అనుమతించిన ప్రదేశాల్లో మాత్రమే నిమజ్జనం చేయాలని, కేవలం ఆ ప్రదేశాల్లో మాత్రమే స్విమ్మర్స్ మరియు క్రేన్ లు అందుబాటులో ఉంటాయని తెలిపారు, గణేష్ మండపం నిర్వాహకులుకు ఎన్.ఓ.సి జారీ చేసే ముందు సంబంధిత అధికారు లు మండపం వద్దకు వచ్చి నిబంధన లకు అనుగుణంగా మండపం ఏర్పాటు చేసిన వారికి మాత్రమే ఎన్.ఓ.సి ఇవ్వడం జరుగుతుం దని తెలిపారు.అదేవిందగా క్రింద తెలిపిన విధంగా గణేష్ మండపాలను ఏర్పాటు చేసుకో వడం ద్వారా సులభంగా ఎన్.ఓ.సి పొందవ చ్చని సీపీ గారు తెలియజేశారు, గణపతి మండపమునకు అమర్చిన విద్యుత్ తీగలు ఎవ్వరూ అనవసరముగా ముట్టకుండా చూడవలెను. షార్ట్ సర్క్యూట్ కాకుండా వైరు కనెక్షన్ సరిగా అమర్చి ఉండేటట్లు జాగ్రత్తలు తీసుకొనవలెను. ఎక్కువ వేడిని ఉత్పత్తి చేసే బల్బులు వాడకూడదు. పైన కవర్ లేని హాలోజన్, లాంప్లను వాడవద్దు.. కనీసం ముగ్గురు వాలంటీర్లు రాత్రిపూట మండపములో నిద్రించాలి. మండపముల సమీపమునకు పందులు, కుక్కలు మొదలగు జంతువుల రాకుండ నిరోధించవలెను. మండపము స్టేజి క్రింద ఖాళీ స్థలమును చెక్కతో మూసి ఉంచవలెను. మండపము వద్ద టపాకా యలు గాని, అగ్నికి కారణమగు వస్తువులను గాని ఉండనివ్వరాదు. మండపమువద్ద జరుపు కార్యక్రమములు రోడుపై పోవు వారికి అసౌక ర్యము కలిగించకుండా చూసుకొనవ లెను. ఒక వాలంటీర్ జనసమూహమును క్రమబద్దీకరిం చునట్లు మండప నిర్వహకులు తగు చర్యలు తీసుకోవాలి.మండపమును మూయుటకు ముందు ప్రతి రాత్రి విగ్రహము వద్ద వెలిగించి వున్న నూనె దీపముల విషయములో తగు జాగ్రత్తలు తీసుకొనవలయును. లేనిచో దీపము క్రిందపడి అగ్నిప్రమాదం జరిగే అవకాశము న్నదని గమనించవలెను. గణేష్ మండపము వద్ద కొత్త వస్తువులు గాని, బ్యాగ్లు కాని, బ్రీఫ్ కేసులు గాని, బొమ్మలు తదితర అనుమాన స్పద వస్తువులను ఉన్నచొ . అట్టివానిలో ప్రేలుడు పదార్థాలు వుండే అవకాశం ఉంది. అందువలన మండప నిర్వాహకులు ప్రతిరోజు మండపమును సోదాచేసి వాటిని పరిశీలించి ఏదైన అవసరమున్నచో వెంటనే సంబంధిత పోలీసు వారికి తెలియపరచవలెను.గణేష్ మండపమునకు పూజ నిమిత్తం వచ్చే భక్తులు గాని, మరే ఇతర వ్యక్తులు గాని తమ వెంట తీసుకువచ్చే లగేజ్ మరియు పార్సల్ మొదలగు వాటిని అనుమతించరాదు.

మండపము దగ్గరలో ఎలాంటి వాహనాలు పార్కింగ్ చేయకుండా మండవ నిర్వాహకులు జాగ్రత్తలు తీసుకోవలెను.మండపము వద్ద వాహనము ఒకరోజు కంటే ఎక్కువ కాలము పార్క్ చేయబడి వుండి అనుమానాస్పదముగా కనిపించినచో అట్టి విషయాన్ని పోలీసువారికి తెలియజేయవలెను. కీడు తలపెట్టే వ్యక్తులపై దృష్టియుంచి వారిని దూరముగా వుంచడమే కాకుండా అట్టి వ్యక్తుల గూర్చి మండపము వద్ద డ్యూటీలో వున్న పోలీస్ సిబ్బందికి తెలియజేయాలి. నిబంధనలకు అముగుణంగా లౌడ్ స్పీకర్లను ఖచ్చితంగా రాత్రి 10 గం? ల నుండి ఉదయం 6గం?ల వరకు వినియోగించ రాదు. గణేష్ మండపముల యందు పేకాట ఆడకుండా, ఎవరూ మత్తు పదార్థములు సేవించకుండా నిర్వాహకులు జాగ్రత్తపడాలి. మండపము వద్ద ఇసుక బస్తాలను నీటి బక్కట్లను అగ్ని నిరోధకముగా ఉంచవలెను. సోషల్ మీడియా మరియు వాట్సాప్ మాధ్య మాల ద్వారా వచ్చే పుకారులను నమ్మవద్దు మరియు వాటిని ఎట్టి పరిస్థితులలో ఇతరులకు ఫార్వర్డ్ చేయవద్దు. అట్టి పుకారులను మా వాట్సాప్ నంబర్ (9493336633) ద్వారా విశాఖపట్నం సిటీ పోలీస్ కి తెలియపరచవ లెను. నగరంలో గణేష్ మండపాలు నిర్వహించే వారు తప్పనిసరిగా పోలీసుల అనుమతి తీసుకొని, వేడుకల యందు ఎటువంటి శాంతి భద్రతలు, మతపర సంఘర్షణలకు మరియు ఇతర సమస్యలకు తావివ్వకుండా ప్రశాంత వాతావర ణంలో భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా ఈ ఉత్సవాలను జరుపుకోవాలని విశాఖ నగర ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి.

## ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు





**అరకులోయ పెన్ పవర్ 2**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు అరకులో తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి సివేరి దొన్నుదొర జనసేన ఇన్చార్జ్ చిరంజీవి పెదలబుడు సర్పంచ్ పెట్టెలి దాసు బాబు ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానుల సందోహం మధ్య అరకు నాలుగు రోడ్ల జంక్షన్ లో పవన్ కళ్యాణ్ గారి జన్మదిన కేకులు దొన్నుదొర దాసు బాబు సంయుక్తంగా కట్ చేసి అభిమానులకు పంచారు.పవన్ కళ్యాణ్ కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.దొన్నుదొర దాసు బాబు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ పంచాయతీరాజ్ శాఖ మాత్యులుగా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి పంచాయతీలకు జవసత్వాలు వచ్చాయని భవిష్యత్తులో గ్రామాలు రూపురేఖలు మారనున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే పంచాయతీలకు నిధులు మంజూరు చేయడమే ఆశాజనకం అయినటువంటి విషయం అన్నారు. పల్లెలు ప్రగతి పథములో పయనించాలని పవన్ కళ్యాణ్ గారు పడుతున్న తపన నెరవేరాలని వారు ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ సమక్షంలో ప్రతి గ్రామం సుభిక్షంగా మారాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. జనసేన, టిడిపి నాయకులు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## వైయస్సార్ సేవలు చిరస్మరణీయం

### పాడేరు ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజు







**స్టాఫ్ రిపోర్టర్ పాడేరు, గూడెం కొత్త వీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 2**

దివంగత నేత స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు అన్నారు. సోమవారం దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా పాడేరు పాత బస్టాండ్ వద్ద ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పాడేరు ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో రోగులకు పాలు రొట్టె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు మాట్లాడుతూ దివంగత నేత వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రం ముఖ్యమంత్రిగా చేపట్టి ప్రజలకు ఎన్నో ఎనలేని సంక్షేమ సేవా కార్యక్రమాలు అందించారని అన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఉచిత విద్య,వైద్యం, విద్యార్థులకు ప్లీజ్ రిమెంబర్ మెంట్, రోగుల కొరకు 108, రైతులకు వడ్డీ లేని రుణాలు, పేదవానికి ఇల్లు, ఇలా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు సిదరి రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి మంగళన్న దొర, జిల్లా పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు గబ్బాడి చిట్టిబాబు, ఏఎంసీ చైర్మన్ కూతంగి సూరిబాబు, ఎస్టీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కిల్లు కోటి బాబు జిల్లా పార్టీ సభ్యులు సింగారం దశమూర్తి, ఎంపీటీసీలు నరసింహమూర్తి, లక్కీ రామకృష్ణ పాత్రుడు, ముదిలి సత్యనారాయణ, సర్పంచులు వంతల రాంబాబు, గొల్లూరి నీలకంఠం, సోమేలి లక్ష్మణరావు, గల్లెలి లింగమూర్తి, జి ఈశ్వరరావు, వంతల నరేష్, సీనియర్ నాయకులు పలాస రాంబాబు, శరభ సూర్యనారాయణ, పాంగి నాగరాజు, మాదెల మోహన్రావు, సో మెనీ కొండబాబు,కోర్రా బాలరాజు, మినుముల కన్నపాత్రుడు, బూర మహేష్, డిపి రాంబాబు, బోనంగి రమణ, నాయకులు కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

### శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు

## ఆత్మకూరి శంకర్రావు సేవలు అభినందనీయము



**విశాఖ సిటీ, పెన్ పవర్, సెప్టెంబర్ 02 :**

శంకర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు ఆత్మకూరి శంకర్ రావు 93 వ జయంతి వేడుకలను విశాఖ పట్నంలోని నాయుడుతోటలో వున్న శంకర్ ఫౌండేషన్ ఐ హాస్పిటల్ లో ఘనముగా జరుపు కుంది. ఈ సందర్భంగా ఆత్మకూరి కృష్ణ కుమార్, ట్రస్టీ ,కె రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ – ఆపరేషన్స్) డాక్టర్లు , శంకర్ రావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు.శంకర్ ఫౌండేషన్ పురోభివ్రిద్ధిలో నిత్యం సహాయసహకారాలు అందిస్తున్న కార్పొరేట్ సంస్థల ప్రతినిధులైన నవీన్ మఖేజ , ఎం.డి %ఇ% సీఈఓ , సౌత్ ఆసియ ఎల్ పి జి కంపెనీ , అతుల్ కుమార్ శ్రీవాస్తవ , జనరల్ మేనేజర్, ల్%ఇ% టి , శ్రీ ల్ ఎస్ రావు , చీఫ్ జనరల్ మేనేజర్, గేయిల్ , శ్రీ ఎస్ వి ఎస్ ఎస్ ఎన్ రాజు ఐనాక్స్ , శ్రీ ఎన్ వెంకర రావు నెక్కంటి సీ ఫుడ్స్ ఎం.డి , డాక్టర్ రొక్కం రామ్ మనోహర్ సైంటిస్ట్ , శ్రీ కేశవ మజ్జి, బాజిలై ఫౌండేషన్ ఈ కార్యక్రమములో పాల్గొని శంకర్ ఫౌండేషన్ అంధత్వ నివారణ లో సమాజానికి చేస్తున్న సేవలను కొనియాడుతూ , తమ సంస్థలు ఇకముందుకూడా శంకర్ ఫౌండేషన్ చేస్తున్న ఉచిత సేవలకు తమ సహకారము ఎప్పుడూ ఉంటుందని ప్రకటించారు. సమాజ సేవ అభివృద్ధి భాగస్వాములయిన శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకు చెందిన 230 మంది స్వచ్ఛంద సంస్థలు, విజన్ సెంటర్లకు చెందిన ప్రతినిధులు, శంకర్ ఫౌండేషన్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. అత్యుత్తమ సమాజ సేవల అందించిన వారికి కృష్ణ కుమార్, రాధాకృష్ణన్ మరియు కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు సత్కరించారు.సభను ఉద్దేశించి ఆత్మకూరి కృష్ణ కుమార్ తన తండ్రి యొక్క దార్శనికత మరియు నిబద్ధతను గుర్తుచేసుకున్నారు మరియు శ్రేష్టత వైపు ప్రయాణంలో ఎల్లప్పుడూ మద్దతు ఇస్తున్న శంకర్ ఫౌండేషన్ భాగస్వా ములకు తన కృత్షతలు తెలిపారు. సమాజానికి సేవ చేయడంలో ఫౌండేషన్ నుంచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తా మని హామీ ఇచ్చారు. శంకర్ ఫౌండేషన్ ఇప్పటివరకు 4,52,240 కంటి శస్త్రచికిత్సలు చేసి రికార్డు స్థాయిలో మైలురాయిని సాధించిం దని ఆయన తెలిపారు. కే రాధాకృష్ణన్, జనరల్ మేనేజర్ (అడ్మిన్ %ఇ% ఆపరేషన్స్) ఈ సభ లో పాల్గొనేవారికి ఆసుపత్రిపై నమ్మకం ఉంచి పేదలకు మరియు నిరుపేదలకు సేవ చేయడం పట్ల నిబద్ధతను ప్రదర్శించినందుకు ధన్యవా దాలు తెలిపారు. ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సదుపాయాలు అందిస్తున్నామని, రోగులకు నాణ్యమైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. శంకర్ ఫౌండేషన్ సమాజ సేవ లో నిరంతర ము పాల్గొనేవారిని చాలా ప్రశంసిం చారు. అంతకుముందు డాక్టర్ టీ రవీంద్ర, ప్రొఫెసర్ కృష్ణ ప్రసాద్ , డాక్టర్ నప్రిన్, డాక్టర్ శిరీష, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సువర్ణలు తమ ప్రదర్శనల ద్వారా ఆస్పత్రిలోని అత్యాధునిక సదుపాయాలను వివరించారు. డిజిఎం శ్రీ వి రమేష్ కుమార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీనియర్ మేనేజర్ (అవుట్ రీచ్) అప్పల రాజు స్వాగతం పలికారు. కార్యక్రమంలో కి బంగార్ రాజు, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పిఆర్ %ఇ% లైజన్), వేణు గోపాల్ డి జి ఎం , కనక రాజు ఏ జి ఎం , వైద్యులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### జనసేన పార్టీ నాయకులు సుందరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో

## పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు





**లంకెలపాలెం (పెన్ పవర్ )సెప్టెంబర్ 2**

జనసేన పార్టీ అధ్యక్షులు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం జీవీఎంసీ పరిది 79 వ వార్డు లంకెలపాలెంలో జనసేన పార్టీ నాయకులు సుందరపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు విశాఖ రూరల్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని వివిధ కార్యక్రమాలు ప్రారంభించారు. ముందుగా జనసేన పార్టీ నాయకులు సర్వశిద్ది సన్యాసిరాజు ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గొల్లపేట లో జోగా అప్పలరాజు ఆధ్వర్యంలో గొల్లపేట యూత్ సభ్యులు ఇటీవల మృతి చెందిన జనసేన పార్టీ కార్యకర్తల కుటుంబాల కోసం సమకూర్చిన నగదును ఆయా కుటుంబాలకు రు" 1,20,000/- రూపాయలు ఎమ్మెల్యే పంచకర్ల చేతుల మీదగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నష్టపోయిన కుటుంబలకు అండగా ఉండి వారికీ ఉపాధి అవకాశం కల్పించి ఆదుకుంటాం అన్నారు . క్లీన్ ఆంధ్ర గ్రీన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్నారు. లంకెలపాలెం యూత్ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు కేకు కటింగ్ చేసి వేడుకలు ఘనంగా జరపడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా 79వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాసరావు , జనసేన నాయకులు దాసరి తాతారావు, కర్రీ బుజ్జి, సెలపరెడ్డి రామారావు, 79వార్డు జనసేన తెలుగుదేశం బిజెపి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## 13 వ వార్డులో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి కార్యక్రమం

### మేయర్ గొలగాని హరికుమారి ఆధ్వర్యంలో నివాళులు అర్పించిన ప్రముఖులు





**విశాఖ తూర్పు పెన్ పవర్ సెప్టెంబర్ 2**

దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా 13వ వార్డు చివరి బస్ స్టాప్ వద్దగల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఖానా నివాళు లర్పించిన వార్డు నాయకులు కార్యకర్తలు అభిమానులు. నగర్ మేయర్ గొలగని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి రాజశేఖర్ రెడ్డి అభిమానులు,పార్టీలకు అతీతంగా పాల్గొని నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రాల ప్రజలలో తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారని ప్రజల హృదయాలలో చెరగని స్థానం సంపాదించుకున్నారని బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచారని ఆయన హయాంలో ప్రవేశపెట్టిన అనేక పథకాలు ప్రజల మనలను పొందాయని పార్టీలో కతీతంగా ప్రభుత్వ పథకాలు ఆయన వేసిన బాటలోనే నడుస్తున్నాయని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు అనంతరం రామకృష్ణాపురం లొ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర ఎస్సీ సెల్ విభాగం ప్రధాన కార్యదర్శి గూడపాటి విక్టర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాజీ మార్కెటింగ్ చైర్మన్ రాజబాబు. పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు వానపల్లి ఈశ్వర్ రావు.వెంకట్ రెడ్డి,సోమిరెడ్డి, భాస్కర్ రావు, సుబ్బారావు. బేత దుర్గారావు.బేగం. శిరీష. శివరామకృష్ణ. గోపాల్ పాత్రుడు. బాబురావు.వైసిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com

# చింతపల్లి మండలం నాయకులతో ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న పాడేరు శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు



**చింతపల్లి సెప్టెంబర్ 2 పెన్ పవర్ :-**

ఈరోజు చింతపల్లి మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో ముఖ్య అతిథిగా శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు గారు పాల్గొన్నారు, ముందుగా దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారు 15వ వర్ధంతి సందర్భంగా ముందుగా ఆయన ఆత్మకు తలుచుకుంటూ మౌనం పాటించి ఆయన చేసిన సంక్షేమ సేవలు గురించి గుర్తు చేశారు. ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన ఎమ్మెల్యే గారికి మండల నాయకులు అందరు కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికి శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపారు. ఎమ్మెల్యే విశ్వేశ్వర రాజు గారుమాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం ఏంటో నియోజకవర్గంలో మరొక్కసారి నిరూపించుకున్నం స్థానిక ఎన్నికల్లో చింతపల్లి మండలంలో మీరందరూ ఎంతో కష్టపడి పార్టీకి క్రియా శీలకంగా పనిచేసి చింతపల్లి మండలంలోనే మంచి మెజారిటీ ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను అని అన్నారు.ఢ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు అందరికీ అండగా ఉంటానని అన్నారు. ఈ సమావేశం కార్యక్రమంలో ఎంపీపీ కోరభు అనుషా దేవి, జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, జి.కే వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి,వైస్ ఎంపీపీ గోపినాయిక శారద,స్థానిక





సర్పంచ్ దురియా పుష్పలత, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్,జి.కే వీధి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, %అ్బాఐ% మండల కన్వీనర్ పాంగి గణబాబు, జి.కే.వీధి మండల వైస్ ఎంపీపీ లోతా దేవుడు, చింతపల్లి మండల అధ్యక్షులు మోరి రవి, వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా కో కన్వీనర్మధు, మండలంలో ఉన్న ఎంపీటీసీలు,సర్పంచులు, మాజీ నామినేటెడ్ పదవుల్లో ఉన్న చైర్మన్ లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లిలో దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి



**చింతపల్లి సెప్టెంబర్ 2 పెన్ పవర్**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రివర్యులు దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతిని వైకాపా మండల అధ్యక్షుడు మోరి రవి ఆధ్వర్యంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ దురియా పుష్పలత, ఎంపీపీ అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా పాత బస్టాండ్ లోని వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి రాష్ట్రానికి అందించిన సేవలు అజరామరమని, ఏ ముఖ్యమంత్రి కూడా చేయనటువంటి సాహసమైన నిర్ణయాలతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన నాయకుడని కొనియాడారు. ఆయన ప్రారంభించిన విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్, ఆరోగ్యశ్రీ ద్వారా ప్రతి పేదకు ఉచిత గుండె ఆపరేషన్ లతోపాటు అనేక రకాల వైద్య సేవలను పేదలకు అందిస్తూ వైద్యానికి పెద్దపీట వేశారన్నారు. పేదలకు రూపాయికి కిలో బియ్యం అందించడంతోపాటు, ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఇల్లు కట్టించి ఇచ్చారని, మహిళలకు పొదుపు గ్రూపులు ద్వారా రుణాలు అందించి అండగా నిలబడ్డారని, ఆయన అందించిన పథకాలు ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. అలాంటి మహనీయుడు ఆకస్మిక ప్రమాదంతో మృతి చెందగా ఉమ్మడి రాష్ట్రంలో దాదాపు 600 మంది గుండె చప్పుడు ఆగిందని, అటువంటి మహానుభావుడు చరిత్రలో మరుపురాని చిరస్మరణీయుడుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, వైకాపా నాయకులు, వైయస్సార్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన నేత" బర్తడే" సందర్భంగా పాత్రికేయులకు ఘన సన్మానం!

### ఉమ్మడి జనసేన, తెలుగుదేశం, బిజెపి ఓటమి నాయకుల ఆధ్వర్యంలో...







**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, సెప్టెంబర్ 02**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి విశేష కృషి చేస్తున్న పాత్రికేయుల సేవలు హర్షనీయమని జనసేన ఉమ్మడి కూటమి నాయకులు అన్నారు.జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బర్తడే సందర్భంగా గూడెం కొత్తవీధి మండలంలో పనిచేస్తున్న పాత్రికేయులు ఎస్ రమణ( ప్రజా ప్రతిభ ),సుర కత్తి లక్ష్మణ బాబు(ఈనాడు). మాదిరి చంటిబాబు( పెన్ పవర్)లను ఘనంగా దుస్సాల్వలతో సన్మానించారు. ఈ సందర్భంగా మండలంలో పలు సమస్యలను వెలుగులోనికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించే విధంగా ముందుకు వెళ్తున్న పాత్రికేయలను పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సన్మానించుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామని మండల జనసేన అధ్యక్షుడు కొయ్యం బాలరాజు,అల్లూరి జిల్లా అరకు పార్లమెంటు కార్యవర్గ సభ్యులు వీర వెంకట్ అన్నారు.ఈ సందర్భంగా దేవరపల్లి సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు మాట్లాడుతూ. పాత్రికేయులు నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పత్రికల ద్వారా అధికారుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చొరవ చూపడం అభినందనీయమన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపి పార్టీలకు చెందిన వివిధ నాయకులు మాట్లాడారు.

## పత్రికా సమావేశం ఏర్పాటు చేసిన చిన్నమనాయుడు





**ఇచ్ఛాపురం, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

ఇచ్చాపురం పట్టణం సర్కిల్ కార్యాలయంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ చిన్నమనాయుడు సోమవారం పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలకు ముందుగా సింగల్ విండో పద్ధతి ద్వారా అనుమతులు తీసుకోవాలని తెలిపారు. ఈ విధంగా అనుమతి తీసుకోవడం వల్ల పోలీసు మరియు ఫైర్ సిబ్బంది మరియు ఎలక్ట్రికల్ సిబ్బంది వద్ద ఒకేసారిగా అనుమతులు పొందవచ్చునని తెలిపారు. అనుమతులు లేకుండా వినాయక మండపాలు ఏర్పాటు చేసిన యడల వారిపై తగు చర్యలు తీసుకొనబడునని అన్నారు. వినాయక మండపాల వద్ద రాత్రి పది గంటల తర్వాత ఎటువంటి లౌడ్ స్పీకర్ లు వాడరాదని తెలిపారు.. వినాయక మండపాల వద్ద అనుమతులు లేకుండా ప్రోగ్రామ్స్ అనగా డాన్స్ బేబీ డాన్స్ రికార్డింగ్ డాన్స్ వంటికార్యక్రమాలు ఏర్పాటు చేయరాదని హెచ్చరించారు. అదేవిధంగా లాండ్ ఆర్డర్ విషయానికొస్తే పట్టణ మరియు రూరల్ ప్రాంతాలలో ఈవ్ టీజింగ్, రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ వంటి వాటికి పాల్పడిన పెద్ద మొత్తంలో అపరాధ రుసుము మరియు కఠిన చర్యలు తీసుకొనబడతాయని తెలిపారు.ఇచ్చాపురం పట్టణ పరిధిలో ఎక్కువ దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి వ్యాపారస్తులు కూడా తమ షాపులు వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు..తరచూ బైక్ దొంగతనాలు జరుగుతున్నాయి కాబట్టి దానిపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. సైబర్ నేరాలపై జాగ్రత్త వహించండి అపరిచిత వ్యక్తులు ఫోన్లు చేసి మీకు ఓటిపి అడిగినట్లయితే చెప్పరాదు. ఒకవేళ మీరు సైబర్ నేరగాల ద్వారా ఏమైనా డబ్బులు నష్టపోతున్నట్లయితే వెంటనే 1930 కి కాల్ చేయాలని ఇచ్ఛాపురం ఆంధ్ర ఒరిస్సా సరిహద్దు ప్రాంతం కావడంతో ఎక్కువ మోతాదులో గంజాయి అక్రమంగా తరలిస్తున్నట్టుగా మాకు సమాచారం ఉందని ఖచ్చితంగా వీటిపై కూడా సరైన నిఘా పెట్టి గంజాయి అక్రమ రవాణా నిర్మూలిస్తామని తెలిపారు. ప్రస్తుత కాలంలో విద్యార్థులు కూడా ఈ గంజాయి మత్తు అలవాటు పడుతున్నారని కావున తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండి తమ పిల్లల్ని జాగ్రత్తగా చూసుకోవాలని తెలిపారు.

## నిర్మాణ్ విజ్ఞాన యాత్రకు ధరఖాస్తు చేసుకోండి

### గిరి విద్యార్థులకు సి ఐ వెంకటరమణ పిలుపు



**కొయ్యూరు,పెన్ పవర్ సెప్టెంబర్ 2:**

విశాఖపట్నం నందు ఇండ్రస్ట్రియల్ టూర్ లో పాల్గొనేందుకు ఆసక్తి కలిగిన కొయ్యూరు మండలం నకు చెందిన గిరి విద్యార్థులు మంప మరియు కొయ్యూరు పోలీస్ స్టేషన్ల లో దరఖాస్తు చేసుకోవాలని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటరమణ, మంప ఎస్ సి లోకేష్ కుమార్ లు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ మేరకు సి ఐ వివరాలు తెలుపుతూ విశాఖపట్నం నందు ఇండ్రస్ట్రీయల్ టూర్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నేపథ్యంలో ఇందుకు ఆసక్తి ఉన్న ఐటిఐ, దీప్లొమా,ఏధైన డిగ్రీ మరియు ఇంజీనిరింగ్ చదివిన విద్యార్థులకు ఈ టూర్ సందర్శించే అవకాశం కల్పిస్తున్నందున ఆసక్తి గల వారేవరైన తమ అడ్రస్, మరియు వివరాలను 9440904241 మరియు 9440904217 గల నెంబర్లు కు సంపాదించి వారి పేర్లు నమోదు చేసుకోవాలని సి ఐ వెంకటరమణ, ఎస్ ఐ లు లోకేష్ కుమార్, రామకృష్ణ లు తెలిపారు.

## చేసిన పనులకు బిల్లులు ఇప్పించండి మహాప్రభో...!

### ఇంజనీరింగ్ అధికారిపై కాంట్రాక్టర్ రాజుబాబు ధ్వజం



**కొయ్యూరు, పెన్ పవర్ సెప్టెంబర్2**

చేసిన పనులకు బిల్లులు సకాలంలో ఇవ్వకపోవడంతో ఆర్థిక ఇబ్బందుల్లో కూలిపోయానని, తనకు ఇంజనీరింగ్ అధికారులు బిల్లులు ఇప్పించాలని మండలంలోని దొడ్డవరం గ్రామానికి చెందిన కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు కోరుతున్నారు. బిల్లులు చెల్లించాలని కోరితే, కమిషన్ల కోసం మండల ఇంజనీరింగ్ అధికారి రామకృష్ణ డిమాండ్ చేస్తున్నారని, కాంట్రాక్టర్ కనిగిరి రాజబాబు తీవ్రస్థాయిలో ఆరోపించారు. తాను గత కొన్నేళ్లుగా వివిధ ప్రభుత్వ డెవలప్మెంట్ కాంట్రాక్టు పనులను చేస్తూ జీవన ఉపాధి సాగిస్తున్నానని, అయితే తాను చేసిన కాంట్రాక్ట్ పనులకు సకాలంలో బిల్లులు చెల్లించేందుకు తనకు కమిషన్లు ముట్ట చెప్పాలని ఎస్ఎంఐ జెయి రామకృష్ణ డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. రూ. 10 లక్షలతో తాను తాను చేసిన బూదరాళ్ల దూరపాలం చెక్ డాం పనికి సంబంధించి, బిల్లులు చెల్లించకుండానే, చనిపోయిన తన కుమారుడికి బిల్లులు అందించానంటూ జెయి చెబుతున్నారని ఆరోపించారు. రూ. 5 లక్షల దొడ్డవరం అంగన్వాడి బిల్డింగ్ పనికి సంబంధించి, తనకు సగం కమిషన్ గా అంటే ఎలా? అని కాంట్రాక్టర్ ప్రశ్నించారు . రాజేంద్రపాలెం వెటర్నరీ భవనానికి సంబంధించి తనకు రావాల్సిన రూ. 4 లక్షలు బిల్లులు చెల్లించకుండా జెయి తాత్సారం చేస్తున్నారన్నారు . యు.చీడిపాలెంలో రూ. 10 లక్షలతో నిర్మించిన రైతు భరోసా భవనానికి సంబంధించి, తనకు సగం మాత్రమే బిల్లులు చెల్లించి, మిగతా ఇవ్వడానికి జాప్యం చేస్తున్నారని కాంట్రాక్టర్ రాజబాబు ఆరోపించారు. ఇంకా మండలంలో తాను చేపట్టిన పలు గ్రామాలలోని కమ్యూనిటీ హాళ్లు, కల్వర్ట్ లు, డ్రైనేజీలు, సీసీ రోడ్లు నిర్మాణాలకు సంబంధించి, మండల పరిషత్ కార్యాలయ మరమ్మతులు పనులకు సంబంధించి బిల్లులు రావాల్సి ఉన్నప్పటికీ తనకు బిల్లులు చెల్లించడం లేదని, దీనిపై ఉన్నతాధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని కాంట్రాక్టర్ రాజబాబు కోరుతున్నారు.

## ఊపిరి ఉన్నంత వరకు వరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఎమ్మెల్యేవిశ్వేశ్వర రాజు



**చింతపల్లి సెప్టెంబర్ 2 పెన్ పవర్**

ఊపిరి ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే ఉండి ప్రజలకు సేవ చేస్తానని పాడేరు శాసనసభ్యులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోరి రవి అధ్యక్షతన ఎంపీపీ కోరాబు అనూష దేవి, జడ్పిటిసి పోతురాజు బాలయ్య, స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా వారు దివంగత నేత డాక్టర్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలం ఏమిటో మరొక్కసారి ఈ ప్రాంత ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు నిరూపించారని అన్నారు. చింతపల్లి మండలంలోని నాయకులు కార్యకర్తలంతా పార్టీకి క్రియాశీలకంగా పనిచేసి మండలంలో మంచి మెజారిటీ తెచ్చారని అన్నారు. మీ అందరి అభిమానంతో నా ఊపిరి ఉన్నంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోనే నా పయనం కొనసాగుతుందని అన్నారు. పార్టీని నమ్ముకొని ఉన్న కార్యకర్తకు ఎప్పటికైనా తగిన గుర్తింపు లభిస్తుందనేందుకు తానే ఒక ఉదాహరణ అని అన్నారు. మొదట పాడేరు నియోజకవర్గ ఇన్చార్జిగా పనిచేసిన తాను తనకు పాడేరు ఎమ్మెల్యే టికెట్ వస్తుందని ఆశించానని అన్నారు. నాడు పాడేరు వైసీపీ అసెంబ్లీ టికెట్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మికి కేటాయించిన అధిష్టానం తనకు ఎస్టీ కమిషన్ సభ్యునిగాను నియమించి, తన భార్యకు గూడెం జడ్పిటిసి టికెట్ కేటాయించిందని అన్నారు. ప్రస్తుతం పాడేరు శాసనసభ్యునిగా గెలిచిన తనను రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షునిగా నియమించారని అన్నారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని చెప్పేందుకు తన జీవితమే నిదర్శనమని అన్నారు. నియోజకవర్గంలో ఘోర పరాభవం చవిచూసిన కూటమి నాయకులు కొంతమంది అధికారుల అండ దండలతో శృతి మించి ప్రవర్తిస్తున్నారని, ఏ సందర్భంలో ఎవరికి ప్రాధాన్యత ఇవ్వాలో అధికారులు తెలుసుకోవాలని సూచించారు. వైస్ ఎంపీపీ గోపినాయక్ శారద, రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్, జెసియస్ పాంగి గణబాబు, జీకే వీధి మండల ఎంపీపీ బోయిన కుమారి, జి.కే వీధి మండల పార్టీ అధ్యక్షులు బొబ్బిలి లక్ష్మణ్, ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ నామినేటెడ్ పదవుల చైర్మన్ లు, డైరెక్టర్లు, వార్డు సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## జీకే వీధిలో ఘనంగా ఉప ముఖ్యమంత్రి

# పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు






**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, సెప్టెంబర్ 02**

అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలోని కళ్యాణ మండపంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కొయ్యం బాలరాజు, అరకు పార్లమెంట్ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు గొర్లె వీర వెంకట్, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షుడు బత్తుల మార్కురాజ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.జనసేన పార్టీ నాయకులు కూటమి నాయకులైన టిడిపి బిజెపి నాయకులను కూడా జన్మదిన వేడుకలకు ఆహ్వానించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తెలుగుదేశం పార్టీ నాయకులు కొర్ర బలరాం మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని, పవన్ కళ్యాణ్ యొక్క పట్టుదల, దీక్ష జన సైనికులు అందరూ కలిగి ఉండాలని,అలాగే జనసేన టిడిపి బిజెపి నాయకులంతా ఐక్యమత్యంతో పని చేయాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎంపీటీసీ రేమల రాజేశ్వరి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలను ఇంత ఆర్భాటంగా నిర్వహించటం అభినందనీయమని, ఆయన ఆదర్శాలను అందుపుచ్చుకొని కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు. దేవరపల్లి ఎంపీటీసీ బుజ్జిబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ప్రతి ఒక్కరూ పని చేయాలని పిలుపునిచ్చారు. బిజెపి నాయకులు బోండ్ల చిరంజీవి మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ యొక్క కృషి పట్టుదలను గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో స్లీపర్గా పనిచేస్తూ నిరంతరం ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న చిన్నమ్మకి ఘనంగా కూటమి నాయకుల ఆధ్వర్యంలో సన్మానించారు. అలాగే స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో స్లీపర్గా పనిచేస్తూ ఉన్న మహిళకు సన్మానించారు. అలాగే గూడెం కొత్త వీధి మండలంలోని వివిధ ప్రాంతాల్లో నెలకొన్న అనేక సమస్యలను వెలుగులోనికి తీసుకువస్తూ వాటిని అధికారుల ద్వారా పరిష్కార మార్గం చూపిస్తున్న పత్రికా రంగంలో పాత్రికేయులుగా పనిచేస్తున్న వారికి జనసేన కూటమి నాయకుల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్భంగా సన్మానించారు. అనంతరం జనసేన అధినేత పేరిట ప్రత్యేక కేకులు జనసేన అభిమాని భద్రాచలం కిషోర్ తయారు చేయించగా అతని సమక్షంలో జనసేన ఉమ్మడి కూటమి నాయకుల ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు పరమేష్, లకే రామచంద్రుడు, సిద్దు, జనసేన, టిడిపి,బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో మహా అన్నదానం

**డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు**
**ముఖ్య అతిథిగా తూర్పు**
**ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు**
**వన మహోత్సవంలో పాల్గొన్న**
**జనసేన,టీడీపీ నాయకులు**
**4,000 మందికి అన్న సమారాధన**






**విశాఖ సిటి,పెన్ పవర్,సెప్టెంబర్ 2**

మద్దిలపాలెం కళాభారతి జంక్షన్లో సోమవారం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుక లు ఘనంగా నిర్వహించారు. పవన్ అభిమాను లు జనసేన జెండాను ఎగురవేసి జై జనసేన అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలగపూడి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ యువతకు ఆదర్శంగా నిలిచిపోతారని కొనియాడారు. కూటమి కలయికతో జనసేన, బిజెపి, టిడిపి విజయం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. పవన్ పుట్టినరోజు వేడుకల్లో పెద్ద ఎత్తున పవన్ అభిమానులు జనసేన పార్టీ వీర సైనికులు వీర మహిళలు వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ సంరక్షణకు పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు ఈ ప్రాంతంలో మొక్కలు నాటారు. పర్యావరణానికి రక్షణ కల్పించే విధంగా నేరేడు, అశోక, వేప వంటి మొక్కలను నాటారు. మద్దిలపాలెం కళాభారతి జంక్షన్లో సుమారు 4,000 మందికి అన్న సమారాధన చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి ప్రజలకు భోజనం వడ్డించారు. ఎమ్మెల్యే వెంట తెలుగుదేశం 22 వార్డు ప్రెసిడెంట్ బొట్ట రమణ వార్డు సభ్యులు మరియు జనసేన 22 వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వార్డు ప్రెసిడెంట్ పోతిన ప్రసాద్ సభ్యులు జన సైనికులు వీర మహిళలు అభిమానులు పవన్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో భాగంగా డాక్టర్ కేక్ కట్ చేసి పలువురు పవన్ అభిమానులకు తినిపించారు. జై జనసేన, జై పవన్ కళ్యాణ్ అంటూ నినాదాలు చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. పర్యావరణహితాన్ని కోరే పవన్ కళ్యాణ్ ప్రజల మేలుకోరే ఆయన పది కాలాలపాటు ఆయురా రోగ్యాలతో కొనసాగాలని పలువురు జనసేన నాయకులు వ్యాఖ్యానించారు.

## సోమేశ్వరునికి బస్మాభిషేకం




**కందుకూరు పెన్ పవర్, సెప్టెంబర్ 2**

స్కంద పురి శ్రీ సోమేశ్వరాలయంలో సోమవారం సోమేశ్వరునికి ఆలయ అర్చకులు భస్మాభిషేకం నిర్వహించారు. మహిళా భక్తులు లక్ష సహస్ర శివ స్తోత్రాన్ని పఠించారు.గంగా సమేతసోమేశ్వర స్వామిని 13 సార్లు గుడి ఉత్సవం నిర్వహించారు. గుడి ఉత్సవంలో పడమటి బలిజ పాలెం మహిళా భక్తులు కోలాట ప్రదర్శనను కనువిందుగా నిర్వహించారు. కోలాటం భక్తులకు ఆలయ చైర్మన్ మోదడుగు వెంకట నరసింహ కోలన్న కర్రలను బహుకరించి వారికి అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో రవికుమార్ పాల్గొన్నారు.

## 92 బార్ - రెస్టారెంట్ మరియు పబ్‌లలో

# ఆకస్మికముగా విస్తృత దాడులు

### సి.పి.డా.శంఖబ్రత బాగ్చి

**విశాఖ సిటీ, పెన్ పవర్,సెప్టెంబర్ 02**

నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్ ఆదేశాలతో నగర పరిధిలో గల బార్ - రెస్టారెంట్ మరియు పబ్ లలో మాదక ద్రవ్యాలు, అక్రమ కార్యకలాపాలు, ఇతర అసాంఘిక చర్యలను విశాఖ నగరం లో పూర్తిగా నిర్వీర్యం చేయుటకు ప్రత్యేక దృష్టి సారిస్తూ సెప్టెంబరు 01రాత్రి నగర వ్యాప్తంగా గల 92 బార్ - రెస్టారెంట్ మరియు పబ్ లలో ఆకస్మికముగా విస్తృత దాడులు జరిపిన నగర పోలీసులు.నగర పోలీసు ఉన్నతాధికారుల పర్యవేక్షణలో నగర వ్యాప్తంగా మొత్తం 92 బార్ - రెస్టారెంట్ మరియు పబ్ లలో ఏక కాలంలో విస్తృత దాడులు జరిపిన నగర పోలీసులు. సుమారు 450 మంది సిబ్బందితో 92 టీంలతో నిర్వహించిన ఈ దాడులులో క్రింద పేర్కొన్న విషయాలను సదరు టీంలు క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగినది.బార్–రెస్టారెంట్ నకు ఎక్సైజ్ శాఖ చెల్లుబాటు అయ్యే లైసెన్స్ కలిగి ఉన్నదీ, లేనిదీ లేదా గడువు ముగిసింది.రెస్టారెంట్ ఉంటే చెల్లుబాటు అయ్యే లైసెన్స్ ఉన్నదీ, లేనిదీ లేదా గడువు ముగిసింది.బార్ –రెస్టారెంట్ చెల్లుబాటు అయ్యే ట్రేడ్ లైసెన్స్ ఉన్నదీ, లేనిదీ లేదా గడువు ముగిసింది.బార్ - రెస్టారెంట్ యజమాని సందర్శకులు కోసం తగిన పార్కింగ్ స్థలం అందుబాటులో ఉంచినదీ, లేనిదీ.18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలు ఎవరైనా ఉంటే పని చేస్తున్నదీ.బార్ - రెస్టారెంట్ ఫైర్ మరియు ఫైర్ సేఫ్టీని పరికరాలు ఉన్నదీ, లేనిదీ.బార్ - రెస్టారెంట్ లలో సీ.సీ.టీవీ.అమర్చబడి ఉన్నవీ, లేనివి ఎన్ని సీ.సీ.టీవీ.కెమెరాలు ఉన్నవీ, అవి అన్నీ పనిచేస్తున్నవి, లేనివి. సీ.సీ.టీవీఫుటేజీలు బార్ - రెస్టారెంట్ వద్ద గానీ ఇతర కంట్రోల్ రూం వద్ద గానీ పర్యవేక్షిస్తున్నదీ, లేనిదీ.సీ.సీ.టీవీ ఫుటేజ్ బ్యాకప్ (ఒక నెల, రెండు నెలలు) ఉన్నదీ, లేనిది, బ్యాకప్ నిల్వ ఏవిధముగా ఉంచుతున్నది. అదనంగా ఏమైనా అక్రమ మద్యం ఉన్నదీ తనిఖీ చేసి, అక్రమ మద్యం దొరికితే ఫోటలతో కూడిన వివరాలను పేర్కొనడం.ఆహారం కోసం వంటగది విడిగా అందుబాటులో ఉన్నదీ లేనిదీ,అందుబాటులో ఉంటే, గ్యాస్ సిలిండర్ కమర్షియల్ అయినదా లేక డొమెస్టిక్ అయినదా తనిఖీ చేయండి , సిలిండర్లు డొమెస్టిక్ అయి ఉంటే ఉన్నతాధి కారులు చర్యలు తీసుకొను నిమిత్తం తెలియపరచండి.)మద్యం విక్రయాలు ఎమ్మార్పీ. రేటు కంటే అధిక ధరలకు అమ్ముతున్నరా, కస్టమర్ నుండి ఆరోపణలు ఏమైనా ఉన్నాయా.,ఏదైనా సంఘవ్యతిరేఖ చర్యలైన వ్యభిచారం,జూదం, మాదక ద్రవ్యాల వంటి కార్యకలాపాలు జరిగితే ఉన్నతాధికా రులకు తెలియపరచండి.బార్ - రెస్టారెంట్ నిర్ణీత సమయానికి మించి తెరచి ఉంచుతు న్నారా.,తనిఖీలలో గుర్తించిన వివరాలు: 54 బార్ లలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహ రించి అధిక ధరలకు మద్యం విక్రయిస్తున్నట్లు, పై విషయంలో కస్టమర్ల నుండి యెటువంటి ఆరోపణలు లేకుండా ఉన్నవి.60 బార్లలో ఫైర్ డిపార్ట్మెంట్ నుంచి - తీసుకోలేదు. బార్లు వంట కోసం డొమెస్టిక్ గ్యాస్ సిలెండర్ లను వినియోగిస్తునట్లు గుర్తించడం జరిగింది. బార్ - రెస్టారెంట్ లో ఫుడ్ లైసెన్సు లేకుండానే రెస్టారెంట్ లను నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరిగింది. బార్ - రెస్టారెంట్ లో ట్రేడ్ లైసెన్సు లేకపోవడం గుర్తించడం జరిగింది. 33 బార్– రెస్టారెంట్ లో పార్కింగ్ సదుపాయం లేనట్లు గుర్తించడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహి స్తున్న బార్ - రెస్టారెంట్ల పై తగు చర్యలు తీసుకొను నిమిత్తం సంబంధిత శాఖలకు సిఫార్సు చేయడం జరిగినది.నగర పరిధిలో ఇదివరకూ పలు మార్లు బార్ - రెస్టారెంట్ మరియు పబ్ ల పైన దాడులు చేసి, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన కొందరిని అదుపులోకి తీసుకున్న విషయం విదితమే. నగరంలో గల బార్ - రెస్టారెంట్ మరియు పబ్ ల నిర్వాహకులకు అమలు చేయల్సిన విధివిధానాల పై స్పష్టమైన నిబంధనలను తెలియపరచడం జరిగినది. కావునా బార్ - రెస్టారెంట్ మరియు పబ్ లలో నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా వ్యవహరిం చిన లేదా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతా యని, బార్ –రెస్టారెంట్ మరియు పబ్ లలో నిర్వాహకులకు, ప్రజలకు నగర పోలీసు కమీషనర్ డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పి.ఎస్.,తెలియజేస్తూ ప్రజలు అందరూ 7995095799 నంబరును సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నానని, నగర ప్రజలు ఎటువంటి సమాచారం కలిగి ఉన్నా, ఎవరైనా పోలీసులు పట్టించుకోవడం లేదన్నా, లంచం అడిగినా లేదా తీసుకున్నా యెటువంటి సమస్యలు ఉన్నా పై నంబరు ద్వారా స్వయం గా నాకు తెలియజేయండి, సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని తెలిపారు.

## టెక్కలి కళాకారులా..మజాకా!




**టెక్కలి/ సంతబొమ్మాళి, పెన్ పవర్, సెప్టెంబర్ 2**

వారణాసిలో ఐ సి డి ఎం ఏ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నృత్య ప్రదర్శన పోటీల్లో టెక్కలికి చెందిన శ్రీ లలిత నాట్యాలయం నుండి 11 మంది కళాకారులు పాల్గొన్నారు. నృత్య శిక్షకుడు శ్రీరాములు ప్రోత్సాహంతో అష్టలక్ష్మి నాట్య ప్రదర్శన, శివతాండవం నృత్య ప్రదర్శన గత రెండు రోజులుగా వారణాసిలో ప్రదర్శించారు. కార్యక్రమాలు బెనారస్ విశ్వవిద్యాలయంలో జరుగుతున్నాయి. ఈ నృత్య ప్రదర్శనలో కళాకారులు పాల్గొనడంపై పలువురు అభినందించారు. టెక్కలి కళాకారులకు నృత్య శిక్షకుడు బగ్గు శ్రీరాములు ఆర్టీసీ కండక్టర్ గా విధులు నిర్వహిస్తూ విద్యార్థులకు ప్రోత్సహిస్తున్నారు. వారణాసిలో అనేక శతాబ్దాలుగా సంగీతం లలిత కళలు నృత్యాలకు ప్రధాన కేంద్రంగా ఉంది. వారణాసి అనేకమంది ప్రముఖ కళాకారులను తయారు చేసిన విషయం తెలిసిందే. పురాణ గురువుల వద్ద శాస్త్రీయ గాత్ర , వాయిద్య సంగీతంతో పాటు కథక్, భరతనాట్యం వంటి భారతీయ శాస్త్రీయ నృత్య రూపాలను నేర్చుకోవడానికి విద్యార్థులు వారణాసికి వస్తుంటారు. అటువంటి వారణాసిలో జరిగే ఈ కార్యక్రమానికి నృత్య శిక్షకుడు శ్రీరాములు అతని సొంత ఖర్చులతో కళాకారులను తీసుకెళ్లడం, తమ నృత్యాలు ప్రదర్శించి అందరి మన్నలను పొందడం గర్వ కారణం అంటున్నారు.